RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -214 పేజీలు - 08 వెల - 04/-

మంగళవారం 3 జూన్ 2025

# పచ్చదనంపై ప్రత్యేక దృష్టి

## 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం

## మానవీయ కోణంలో కొల్లేరు సమస్యల పరిష్కారం

- కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మందికి సమస్యలు
- ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉంది
- పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ
- కొల్లేరుపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు






**అమరావతి ఆంధ్ర ప్రగతి జూన్ 02:** రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ- గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ఎ÷-లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. మిగతాది 2లో...

# వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

- వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు
- అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ



**న్యూఢిల్లీ, జూన్ 0 2 ఆంధ్ర ప్రగతి**

అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు- అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా మిగతాది 2లో...





# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

- ఢిల్లీ జోన్ రజిత్ గుప్తాకు దేశంలో మొదటి ర్యాంక్
- రజిత్‌కు 360కి 332 మార్కులు
- అమ్మాయిల్లో ఖరగ్‌పూర్ జోన్ దేవదత్తా మాఝీకి 16వ ర్యాంక్
- పరీక్షకు హాజరైన 1,80,422 మందిలో 54,378 మంది క్వాలిఫై
- మే 18న రెండు పేపర్లలో పరీక్ష నిర్వహణ

**అమరావతి ఆంధ్ర ప్రగతి జూన్ 02:** దేశంలోని ప్రఖ్యాత ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లలో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) అడ్వాన్స్‌డ్ 2025 ఫలితాలు ఈరోజు, జూన్ 2, 2025న విడుదలయ్యాయి. ఈ ఏడాది పరీక్షల నిర్వహణ బాధ్యతను ఐఐటీ కాన్పూర్ చేపట్టింది. దేశవ్యాప్తంగా అత్యంత పోటీ ఉండే ఈ ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు లక్షల మంది విద్యార్థులు పోటీ పడ్డారు. ఈ ఏడాది మే 18న రెండు పేపర్లలో జరిగిన ఈ పరీక్షకు మొత్తం 1,80,422 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 54,378 మంది అభ్యర్థులు మిగతాది 2లో...

# తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు

- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
- తెలంగాణ అవతరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 0 2 ఆంధ్ర ప్రగతి** తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచం లోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్య మైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్ల డించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించు కున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్య అతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే మిగతాది 2లో...




# దశాబద్దాల అనుభం ఏమైంది బాబూ

## కూటమి ఏడాది పాలనపై జగన్




# భూకేటాయింపులపై ఆరోపణలు రుజువు చేయండి

- వైకాపా నేత జగన్‌కు లోకేశ్ సవాల్

# 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

## - 11న వస్తానని సమాచారమిచ్చిన కెసిఆర్

**హైదరాబాద్, జూన్ 0 2 ఆంధ్ర ప్రగతి**



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్న ట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిూషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వ రం కమిషన్ అంగీకరించింది.

# స్కూళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

- 12 నుంచి 41వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో అమలు
- మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి




**విజయవాడ జూన్ 0 2 ఆంధ్ర ప్రగతి** పాఠశాల విద్యార్థులకు రుచికరమైన, పౌష్టికా హార భోజనం అందించేందుకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింద'ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ వెల్లడించారుమిగతాది 2లో...

# టెక్నాలజీ వినియోగంతో నేరాల నియంత్రణ

- సత్యనారాయణపురం మోడల్ స్టేషన్ ప్రారంభం
- సర్వ హంగులతో పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పచ్చదనంపై ప్రత్యేక దృష్టి

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనం పెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు. 2033 నాటికి రాష్ట్రంలో పచ్చదనం 37శాతానికి, 2047 నాటికి 50శాతం పెరగాలని చంద్రబాబు అన్నారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలని ఆదేశించారు. బస్టాండు, రోడ్ల పక్కన, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ట్రీ- గార్డులతో మొక్కలు నాటాలని సూచించారు.

# వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయ విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగింద న్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.

# దశాబద్దాల అనుభం ఏమైంది బాబూ

గుంటూరు **జూన్ 0 2 ఆంధ్ర ప్రగతి**
చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ.. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపీ ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చటంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు గారూ.. దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది?. రాజకీయానుభవంతో పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నానని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ, ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?. కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు.. ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది. ఒకవైపు వాస్తవం ఇలా ఉంటే.. మరోవైపు ఈ ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం జాడే లేదు. మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్, మోస్పి గణాంకాలే చెబుతున్నాయని అంటూ ఒక పోస్ట్ చేశారు.

# భూకేటాయింపులపై ఆరోపణలు రుజువు చేయండి

## ● వైకాపా నేత జగన్‌కు లోకేశ్ సవాల్

**అమరావతి, జూన్ 0 2 ఆంధ్ర ప్రగతి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మంత్రి లోకేశ్ ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ ఎక్స్‌లో సవాల్ విసిరారు. వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ - 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్‌కు సిద్ధమా జగన్ రెడ్డి గారు

# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

అర్హత సాధించినట్లు ఐఐటీ కాన్పూర్ ప్రకటించింది. ఐఐటీ ఢిల్లీ జోన్‌కు చెందిన రజిత్ గుప్తా కామన్ ర్యాంక్ లిస్ట్ (సీఆర్ఎల్)లో మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. రజిత్ మొత్తం 360 మార్కులకు గాను 332 మార్కులు సాధించి సత్తా చాటారు. అమ్మాయిల విభాగంలో ఐఐటీ ఖరగ్‌పూర్ జోన్‌కు చెందిన దేవదత్తా మాఝీ ప్రథమ స్థానంలో నిలిచారు. ఆమె 312 మార్కులతో సీఆర్ఎల్‌లో 16వ ర్యాంకును దక్కించుకున్నారు. వీరితో పాటు వివిధ కేటగిరీలలో కూడా టాపర్లు తమ ప్రతిభను కనబరిచారు.

-రజిత్ గుప్తా %-% 332 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)
-సాక్షమ్ జిందాల్ %-% 332 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)
-మాజిద్ ముజాహిద్ హుస్సేన్ %-% 330 మార్కులు (ఐఐటీ బాంబే జోన్)
-పార్థ్ మందార్ వార్తక్ %-% 327 మార్కులు (ఐఐటీ బాంబే జోన్)
- ఉజ్వల్ కేసరి %-% 324 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)
-అక్షత్ కుమార్ చౌరాసియా %-% 321 మార్కులు (ఐఐటీ కాన్పూర్ జోన్)
- సాహిల్ ముఖేష్ దేవ్ %-% 321 మార్కులు (ఐఐటీ బాంబే జోన్)
- దేవేష్ పంకజ్ భయ్యా %-% 319 మార్కులు (ఐఐటీ ఢిల్లీ జోన్)

వివిధ ఐఐటీ జోన్ల నుంచి టాప్ 500 ర్యాంకుల్లో నిలిచిన అభ్యర్థుల వివరాలు కూడా విడుదలయ్యాయి. ఇవి ఆయా ప్రాంతాల్లోని విద్యా ప్రమాణాలు, పోటీ తీవ్రతను సూచిస్తున్నాయి. అలాగే, ప్రతి ఐఐటీ జోన్ నుంచి అత్యధిక ర్యాంకులు సాధించిన మహిళా అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేశారు. ఇది ఇంజనీరింగ్ రంగంలో మహిళల పెరుగుతున్న ప్రాతినిధ్యాన్ని, ప్రతిభను తెలియజేస్తోంది. సబ్జెక్టుల వారీగా, మొత్తం మీద నిర్దేశిత కనీస కటాఫ్ మార్కులు సాధించిన అభ్యర్థులను మాత్రమే ర్యాంకుల జాబితాలో చేర్చినట్లు అధికారులు తెలిపారు. వివిధ కేటగిరీలకు సంబంధించిన కనీస కటాఫ్ మార్కుల వివరాలను కూడా విడుదల చేశారు.

# టెక్నాలజీ వినియోగంతో నేరాల నియంత్రణ

**విజయవాడ,**అమరావతి **ఆంధ్ర ప్రగతి జూన్ 02:** టెక్నాల జీని అందిపుచ్చుకుని నేరాల నియంత్రణకు అన్ని చర్యలు చేపడుతున్నామని హోంమంత్రి వంగల పూడి అనిత అన్నారు. విజయవాడ ప్రజలకు అవగాహన ఎక్కువ అని, శాంతిభద్రతల పరిరక్షణలో తాము భాగస్వాములవుతామని ముందుకు వస్తున్నారని అన్నారు. స్థానిక ప్రజలకు అవగాహన పెంచడంలోనూ పోలీసులు సక్సెస్ అయ్యారని అభినందించారు. విజయవాడ లో నూతనంగా నిర్మించిన సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ ను సోమవారం మంత్రి అనిత ప్రారంభోత్సవం చేశారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడుతూ ... ఇవాళ రాష్ట్రంలో మోడల్ పోలీస్ స్టేషన్లలో సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ టాప్ అని అన్నారు. కొన్ని పోలీస్ స్టేషన్లకు వస్తే బాధపెరుగుతుంది.. కానీ ఈ పోలీస్ స్టేషన్ కు వస్తే కార్పొరేట్ ఆఫీస్ కు వచ్చిన ఫీలింగ్ కలిగిందని చెప్పారు. ఇవాళ ప్రారంభించిన ఈ మోడల్ పోలీస్ స్టేషన్ 320 గజాల్లో సుమారు రూ. 2.50 కోట్లతో అద్భుతంగా కట్టారని ప్రశంసించారు. ఇక్కడ ఏసీపీ నుంచి హెడ్ కానిస్టేబుల్ వరకు ప్రత్యేక రూమ్ అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రంలో జిమ్ ఉన్న ఏకైక పోలీస్ స్టేషన్ కూడా ఇదేనన్నారు. పోలీసులు శారీరకంగా, మెంటల్ ప్రెజర్ తట్టుకునేందుకు యోగా, జిమ్ రూమ్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మహిళలు ఫిర్యాదు చేయడానికి వస్తే వారి పిల్లలు ఆడుకోవడానికి ప్లేయింగ్ జోన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఏడాది కాలంగా విజయ వాడ కమిషనరేట్ పరిధిలో.. ముఖ్యంగా సత్యనా రాయణపురం పీఎస్ పరిధిలోరైల్వే స్టేషన్, గంజా బ్యాచ్, ధర్నా చౌక్ ఇలా చాలా హాట్ స్పాట్స్ ఎక్కువగా ఉన్న ప్రాంతమిది అని గుర్తు చేశారు. అందుకే ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్విజిబుల్ పోలీసింగ్ చేయడం ముఖ్యమని భావించి.. దాదాపు 200 కెమెరాలు ఏర్పాటు- చేశామన్నారు.

# మానవీయ కోణంలో కొల్లేరు సమస్యల పరిష్కారం

అమరావతి **జూన్ 0 2 ఆంధ్ర ప్రగతి**
పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది.



ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటు-వంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టు-దలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే పక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే

ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు- పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... 'కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు- ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు- అధికారులు, డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

# స్కూళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం

(మొదటి పేజీ తరువాయి)

. జూన్ 12వ తేదీ నుంచి రాష్ట్రంలోని 41వేల ప్రభుత్వ పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టల్స్ కు మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ఏ రైతు అయితే ఈ బియ్యం పండించారో... ఆయన చేతుల మీదుగానే పాఠశాలు, సంక్షేమ హాస్టల్స్ కు బియ్యం పంపిణీ చేసేలా ఏర్పాట్లు- చేస్తున్నట్లు- తెలిపారు. తద్వారా రైతులకి గౌరవం కల్పిస్తామన్నారు. దేశానికి వెన్నెముక రైతు అని, రైతు లేనిదే రాష్ట్రం లేదని, అటువంటి రైతాంగానికి అండగా నిలబడటం ప్రభుత్వంగా తమ బాధ్యతని తెలిపారు. మూడు పార్టీల కలయికతో బలంగా ఉన్న మార్కెట్ యార్డ్ కమిటీని ఏర్పాటు- చేయడం జరిగిందని, భవిష్యత్తులో వీరంతా కలసి, యార్డును మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అవనిగడ్డ నియోజకవర్గం ఘంటసాల మండలం కొడాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా తోట కనకదుర్గ రాజశేఖర్, వైస్ ఛైర్మన్ గా అత్తలూరి గోపిచంద్, డైరెక్టర్ల ప్రమాణస్వీకారకార్యక్రమం సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గౌరవ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ 'అకాల వర్షాలు, వరస ప్రకృతి విపత్తులతో ఈ ప్రాంత రైతాంగం ఎంతలా నష్టపోయిందో కళ్లారా చూశాం. రోడ్లపై ధాన్యాన్ని రాశులుగా పోసి కన్నీరు కార్చిన సందర్భాలు కోకొల్లలు. అన్నదాతల్లో ధైర్యం నింపడానికి ఆ రోజు పవన్ కళ్యాణ్ ఈ ప్రాంతాల్లో పర్యటించారు. తక్షణ నష్టపరిహారం రైతులకు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినా వైసీపీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు- వ్యవహరించారు. వైసీపీ ప్రభుత్వం రైతులను ఎంతలా వేధించింది అంటే... వారికి అనుకూలమైన మిల్లులకే ధాన్యం అమ్మాలని రైతులపై ఒత్తిడి తీసుకొచ్చారు. వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నా అక్కడికే వెళ్లి ఇవ్వాలని ఇబ్బందిపెట్టేవారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసి నెలలు, సంవత్సరాల తరబడి డబ్బులు చెల్లించేవారు కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి, కేవలం సంక్షేమం పేరిట గత ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేసింది. దాదాపు రూ.10 లక్షల కోట్లు- అప్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి రూ.1674 కోట్లు- బకాయిలు పెట్టి వెళ్లిపోయారు. ఒక్క కృష్ణా జిల్లాలోనే దాదాపు 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. మిగిలిన ధాన్యాన్ని కోనసీమ, ఏలూరు నుంచి ఓపెన్ మార్కెట్ ద్వారా కొనుగోలుకు చర్యలు తీసుకున్నాం. రైస్ మిల్లులకు రూ. 470 కోట్లు- బకాయిలు పెడితే ... కూటమి ప్రభుత్వం దూ. 360 కోట్లు- చెల్లించి ధాన్యం కొనుగోలు పక్రియలో వారిని భాగస్వాములు చేశాం. అకాల వర్షాలతో ధాన్యం తడిసిపోతుందని రైతాంగం ఆందోళన చెందుతుంటే 5 కోట్ల 13 లక్షల గోతాలు ఇచ్చి రైతులను ఆదుకున్నాం. రైతులు ఏ మిల్లుకు అమ్ముకోవాలంటే ఆ మిల్లుకు అమ్ముకునేలా వెసులుబాటు- కల్పించాం. వాట్సాప్ ద్వారా ధాన్యాన్ని అమ్ముకునేలా సాంకేతిక ను తీసుకొచ్చాం. రైతుల కోసం తీసుకొస్తాం. ఇంటింటికీ రేషన్ పేరిట వైసీపీ ప్రభుత్వం రూ.1650 కోట్లతో 9360 ఎం.డి.యూ. వాహనాలు కొనుగోలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. ఈ వాహనాల వల్ల వినియోగదారులకు ఎటు-వంటి ప్రయోజనం కలుగలేదు. ఎం.డి.యూ. వాహనాలు ఎప్పుడు ఎక్కడికి వస్తాయో ఎవరికీ సరైనా సమాచారం ఉండేది కాదు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో1.46 కోట్ల కుటు-ంబాలకు 29,761 రేషన్ షాపుల ద్వారా సరుకులు పంపిణీకి చర్యలు తీసుకున్నాం. ప్రతి నెలా 1 నుంచి 15 తేదీలోపు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయి. ఆదివారాల్లోనూ సరుకు లు పంపిణీ చేస్తాం. ఆ సమయంలో ఎప్పుడైనా లబ్ధిదారులు రేషన్ తీసుకునే వీలుంటు-ంది. గతంలో వలే వాహనం కోసం పనులు మానుకుని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదు. వీలున్న సమయంలో రేషన్ దుకాణాల దగ్గరకు వెళ్లి సరకులు తెచ్చుకోవచ్చు. దివ్యాంగులకు, 65 ఏళ్లు నిండిన వృద్ధులకు ప్రతి నెలా 5వ తేదీలోపు సరుకులు ఇళ్ల వద్దే అందిచేలా చర్యలు తీసుకున్నాం.కూటమి విజయానికి ఏడాది పూర్తవుతున్న తరుణంలో ఈ నెల 4వ తేదీన జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నాం. సుపరిపాలనకు ఏడాది పేరుతో ఉదయం మహిళలు రంగవల్లులు వేసి కూటమి విజయాన్ని పండగలా చేసుకుంటారు. పీడ విరగడై ఏడాది పేరుతో యువత సాయంత్రం దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చి పండగ చేసుకుంటారని అన్నారు.

# తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా.. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు- మహిళా శక్తి క్యాంటీ-న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు-న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ-లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్య్ర వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు మలేరియా మాసోత్సావాలను విజయవంతం చేయండి

## క్షయ నిర్మూలనపై అందరికీ అవగాహన కల్పించండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:** మలేరియాను నిర్మూలన కోసం జూన్ 1వ తేది నుంచి 30వ తేది వరకు నిర్వహించే మాలేరియా నివారణ మాసోత్సావాలు విజయవంతం చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం మాలేరియా నివారణ మాసోత్సావాలు, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మలేరియా నివారించడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేది నుండి 30వ తేది వరకు మలేరియా నివారణ మాసోత్సావాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా పంచాయితీ రాజ్, మున్సిపల్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, వైద్యాధికారులు అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రహదారి గుంతల్లో, పాత టైర్లలో, నిరుపయోగంగా ఉన్న కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. మలేరియా ప్లాస్మోడియం పరాణజీవి మంచి నీటిలో పుట్టే అవకాశం ఉన్నందున ఎక్కడా మంచి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక టీ కప్ నీటిలో కూడా మలేరియా జీవి పుట్టే అవకాశం ఉందని అందుకు ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వెక్టార్ హైజీన్ యాప్ లో ఎఎన్ఎంలు అపరిశుభ్రంగా ఉన్న ఫోటోలు అప్లోడ్ చేయడం జరుగుతుందని వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత సిబ్బంది పరిష్కరించేలా చూడాలన్నారు. ఎంఎల్హెచ్పి సిబ్బంది నిర్వహిస్తున్న హెచ్2ఎస్ నీటి పరీక్షలను ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ సెక్రటరీ సమన్వయం చేసుకుంటూ అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మలేరియాను పూర్తి స్థాయిలో నివారించడానికి గాను అన్ని పిహెచ్సి కేంద్రాల్లో ర్యాపిడ్ కిట్లు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.క్షయ నిర్మూలనకు సంబంధించి రాష్ట్రంలో 2030 నాటికి క్షయ నిర్మూలన లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల మందికి టిబి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో వెయ్యి మందికి నిర్ధారణ కాగా వారికి అవసరమైన వైద్య సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి టి. బి. ముక్త్ అభియాన్ కార్యక్రమం ద్వారా టీబీ కేసులను గుర్తించి, చికిత్స అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం జాతీయ క్షయ, మలేరియా నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# జిల్లాలో 6 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమానికి నమోదు

## అన్ని కళాశాలల విద్యార్థుల నమోదు చేయించండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:** జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదయ్యారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం యోగాంధ్ర-2025పై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమానికి 6 లక్షల మంది యోగాంధ్ర యాప్ లో నమోదు అవ్వడం జరిగిందన్నారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 8 లక్షలుగా నిర్ణయించిన నేపథ్యంలో ఇంటర్మీడియట్, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ విద్యార్థులను యోగాంధ్ర యాప్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకే జిల్లా స్థాయి, మండల



స్థాయి ట్రైనర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన ట్రైనర్లకు ఒక్కొకరికి 50 మందిని కేటాయించడం జరుగుతుందని వారికి మూడు రోజుల్లో మూడు విడతలుగా శిక్షణ పూర్తి చేయాలని నోడల్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ స్థాయిలో ఇప్పటి వరకే గెలుపొందిన వారిని మండల స్థాయికి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత నెల 31వ తేదీన శ్రీశైలం మహాక్షేత్రంలో 1500 మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా మహానందిలో 7వ తేదిన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి జిల్లా అధికారులు, సిబ్బంది హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీన 75 సం.లు పైబడిన వారిని కూడా యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా జూన్ 16వ తేదీన జిల్లాలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించండి

**జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ఏర్పాట్లు చేయండి**

**పీఎం సూర్యగర్ రిజిస్ట్రేషన్స్ పెంచండి**

**పిజిఆర్ఎస్ కు 220 దరఖాస్తులు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజాకుమారి మాట్లాడుతూ ప్రజలనుండి స్వీకరించిన విజ్ఞప్తులను నాణ్యతతో వేగవంతంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సమస్యకు ఖచ్చితమైన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రీఓపెన్ అయిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించడంతో పాటు విఐపి దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సీఎం కార్యాలయ ఫిర్యాదులను కూడ పరిష్కరించడంతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పెండింగ్లో ఉన్న సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రధానంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఈ నెల 5వ తేదీ నుండి ప్లాస్టిక్ రహిత వినియోగాన్ని ప్రారంభించాలని సూచించారు. అటవీశాఖ సహకారంతో జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటడంతో పాటు ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాలను విస్తృతం చేసి జిల్లాలో పచ్చదనం పెంపుదలకు కృషి చేయాలన్నారు. పీఎం సూర్య ఘర్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ అధిక సంఖ్యలో నమోదయ్యేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోర్టల్ లో వచ్చిన దరఖాస్తుల్లో 400 దరఖాస్తులకు అనుమతులు మంజూరు అయ్యాయని సంబంధిత దరఖాస్తుదారులకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. జనాభా నిర్వహణలో భాగంగా యువత, చంటి పిల్లల గణనీయ పెంపుదలకు ప్రభుత్వం సూచించిన తొమ్మిది ప్రశ్నలన్నిటిని క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు**

బేతంచర్ల మండలం సీతారామపురం గ్రామానికి జి.వెంకటేశ్వర్లు తనకు సర్వే నెం.649/ఎలో మూడు ఎకరాల పొలం ఉందని సదరు పొలాన్ని ఆన్లైన్ లో నమోదు చేయించగలరని కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు.

గోస్పాడు మండలం జిల్లెల గ్రామానికి చెందిన బి.రాజేష్ కుమార్ తనకు గ్రామంలో 1.51 సెంట్ల భూమి ఉందని రీసర్వే చేసిన సమయంలో సదరు భూమిని 1.19 సెంట్లగా చూపడం జరిగిందని, మిగతా భూమిని కూడా రీసర్వే చేయించిన ఆన్లైన్ లో నమోదు చేయించగలరని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.

నంద్యాల జిల్లా సాయిబాబా నగర్ కు చెందిన పి.లక్ష్మీదేవి తన భర్త ఆర్మీలో పనిచేసినందుకు గాను బనగానపల్లెలో సర్వే నెం.157/1లో 3 ఎకరాల భూమి భూమి ఇవ్వడం జరిగిందన్నారు. సదరు భూమిని కొంత మంది అక్రమంగా తమ పేరు మీద వ్రాయించుకున్నారని తమ పొలాన్ని తమకు ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించుకున్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో 220 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యల నీటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# మిడ్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగలూటి గ్రామంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్

**18 క్వార్టర్ బాటిళ్ల,16 మోటార్ సైకిళ్ళు, ఒక ఆటో స్వాధీనం**

**మిడ్తూరు సబ్ ఇన్స్పెక్టర్**





**నంద్యాల క్రైం, ఆంధ్ర ప్రగతి జూన్ 02:** మిడ్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగలూటి గ్రామం నందు సోమవారం నందికొట్కూర్ రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సబ్-ఇన్స్పెక్టర్ ఓబులేసు, స్థానిక పోలీసులు క్యూఆర్టి సిబ్బంది బృందాలుగా ఏర్పడి నేటి తెల్లవారుజామున నేరనివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మిడ్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలను నివారించడమే లక్ష్యంగా, గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ సెర్చ్ ఆపరేషన్ లో పోలీస్ అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి గ్రామంలోని అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యం 18 క్వార్టర్ బాటిళ్లను, సరైన ధ్రువపత్రాలు లేని 16 మోటార్ సైకిల్ లను ఒక ఆటో స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఓబులేసు, తిరుపాలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం





. **ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూన్ 02** జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో న్యూక్లియస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం జరిగింది. న్యూక్లియస్ కళాశాల కరస్పాండెంట్ ఎస్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. న్యూక్లియస్ కళాశాల నుండి ఓసీ క్యాటగిరిలో అనీషా తబసుమ్ 10280 ర్యాంకు అలాగే ఎస్సీ కేటగిరీలో ఎస్ లికిత్ 1145 ర్యాంకు, టి. ప్రదీప్ 2949 (ప్రిపరేటరీ ర్యాంక్), కే. సతీష్ 4610 (ప్రిపరేటరీ ర్యాంక్), ఎస్ అమూల్య 5486 (ప్రిపరేటరీ ర్యాంక్), ఐఐటీ ర్యాంకులు సాధించడం జరిగింది అని తెలిపారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలోనూ న్యూక్లియస్ కళాశాల నుంచి పలువురు నిట్ లో సీట్లు సాధించే అవకాశం ఉంది అని, అలాగే రాబోయే నీట్ ఫలితాలలోనూ 'కీ ' పరిశీలించిన తర్వాత న్యూక్లియస్ కళాశాల నుంచి 5 మెడికల్ సీట్లు సాధించే అవకాశం ఉంది అని తెలిపారు.

# సంక్షేమ పథకాల నగదు బదిలీకి ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం పోస్టల్ బ్యాంకు ఖాతాలకు ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఎన్పిసిఐ లింకేజ్ పోస్టల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సంక్షేమ పథకాల నగదు బదిలీ కోసం ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ ను అనుసంధానం, ఎన్పిసిఐ లింకేజ్ తప్పనిసరి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల నగదు నేరుగా బ్యాంక్ ఖాతాకు జమ చేయుటకు ఎన్పిసిఐ మ్యాపర్ లో ఆధార్ కు బ్యాంక్ అకౌంట్ మ్యాపింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. అయితే మన రాష్ట్రంలో సుమారు 51 లక్షల మందికి వారి బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ సీడింగ్ లేని కారణంగా గత సంవత్సరంలోనే %+ాబొ% డిపార్ట్మెంట్, పోస్టల్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొంత పురోగతి సాధించడం జరిగిందన్నారు. ఇంకా లబ్ధిదారుల్లో చాలా మందికి ఆధార్ అనుసంధానం కావాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ను సచివాలయ సిబ్బంది, అధికారుల సమన్వయంతో జూన్ 5వ తేదీలోగా అందరికీ ఆధార్ సీడింగ్ తో పాటు ఎన్పిసిఐ లింకేజ్ చేస్తూ ఖాతాలను ఓపెన్ చేయడం ద్వారా సంక్షేమ పథక ఫలితాలు ఇబ్బందులేకుండా అందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ ఆధార్ సీడింగ్ జరిగిన ఐపిపిబి ఖాతాలో జమ కాబడిన పథకాల నగదును ఏ పోస్ట్ ఆఫీస్ లో అయినా తీసుకునే సదుపాయంతో పాటు ఫోన్ పే, గూగుల్ పే వంటి యాప్ లకు లింక్ చేసుకుని ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ సౌకర్యం కలదని తెలిపారు. అందుకు ఆధార్ సీడింగ్ (ఎన్పిసిఐ మ్యాపింగ్) కానీ వారు వెంటనే తమ దగ్గరలోని పోస్టు ఆఫీసు ను సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలకు సిద్ధంగా ఐపిపిబి అకౌంట్ కు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 105 ఫిర్యాదులు

## జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా




**నంద్యాల క్రైం, ఆంధ్ర ప్రగతి జూన్ 02:** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 105ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించి చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో సివిల్ తగాదాలు, కుటుంబ సమస్యలు అత్తారింటి వేధింపులు మొదలగునవి ఉన్నాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

# నవోదయం కార్యక్రమంలో భాగంగా

## నాటు సారా స్థావరాలపై ఆకస్మిక దాడులు



**కర్నూలు క్రైమ్ ఆంధ్ర ప్రగతి జూన్ 02:** ఈరోజు నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటుసార స్థావరాలు పై దాడులు నిర్వహించడం జరిగింది బంగారు పేటలో నాటు సారా తయారీకి ఉపయోగించు బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది. సుమారు 11 వందల లీటర్ల బెల్లం ఊట మరియు 110 లీటర్ల నాటుసారా ను ధ్వంసం చేయడమైనది. తదుపరి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది వారి వద్ద నుంచి సుమారు 60 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడం జరిగింది . వారి వివరములు చాకలి రాధా నీలి షికారి రుక్మిణి నీలి షికారి సుగుణ లను అరెస్టు చేసి రిమాండ్కు పంపించడమైనది. అనంతరం గుడుంబాయి తండా మరియు గుమితం తండాలలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించి సుమారు 1100 లీ. నాటు సారాకు ఉపయోగించే బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగింది. మొత్తం 2200 లీటర్ల నాటసారా కు ఉపయోగపడు బెల్లం ఊట మరియు 110 లీటర్ల నాటు సారా ను ధ్వంసం చేయడం జరిగినది ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ ఎస్సైలు మధుసూదన్ ఇంద్రకిరణ్ తేజ మరియు సిబ్బంది ఈరన్న రాజు మధు సిబ్బంది పాల్గొన్నారు

# మహానంది మండలంలో రేషన్ షాపులు ప్రారంభం.

## వృద్ధులకు రేషన్ పంపిణీ చేసిన నాయకులు.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 02:** మహానంది మండలంలోని గాజులపల్లె, మసీదుపురం, ఆర్ఎస్ గాజులపల్లె గ్రామాల్లో నూతన రేషన్ డీలర్ షాప్‌లను,టీడీపీ నేతలు గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నరాల జయచంద్రారెడ్డి, సర్పంచ్ షేక్ అస్లాం భాష ప్రారంభించారు. ఆదివారం టీడీపీ నేత మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ అస్లాం భాష ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగుల ఇంటింటికీ వెళ్లి రేషన్ పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన రేషన్ దుకాణాన్ని అందుబాటులో ఉన్న వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకుల పంపిణీ చేయాలన్నారు.గతంలో వలే వాహనం కోసం పనులు మానుకుని ఇళ్ల వద్దే ఉండాల్సిన అవసరం లేదన్నారు.వీలున్న సమయంలో రేషన్ తెచ్చుకోవచ్చన్నారు. ప్రజలకు రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని రేషన్ డీలర్ లకు సూచించారు.రేషన్ డీలర్లు మల్లెల. ఎల్జిబేత్ రాణి, మల్లేశ్వరి,నాగలక్ష్మి లు మాట్లాడుతూ. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15 తేదీ లోపు రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయన్నారు.65 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దనే రేషన్ సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వెంకట లక్ష్మమ్మ, జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున,పాశం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వధువుకు పసుపు కుంకుమ అందజేత.




**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 02:** మహానంది మండలం బుక్కాపురం పంచాయితీ మజారా పుట్టుపల్లె గ్రామంలో జనసేన పార్టీ తరపున నూతన వధువుకు పసుపు కుంకుమలు అందజేసినట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య తెలిపారు. ఆదివారం వధువు కుటుంబ సభ్యుల సమక్షంలో పసుపు కుంకుమలు అందజేశారు. సోమవారం కళ్యాణం జరుగనుంది. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగమద్దిలేటి, ఆశోక్, వేణు,హరి,శివుడు, వెంకట శివయ్య చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు దివ్యాంగులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూన్ 02** రేషన్ షాపుల ద్వారా రేషన్ సరుకులు డీలర్ల ద్వారా అందించే విధంగా కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ తరపున గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి ధన్యవాదాలు తెలుపుతూ... కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్ల ద్వారా ఇంటింటికీ వెళ్లి వయోవృద్ధులకు మరియు దివ్యాంగులకు రేషన్ సరుకులు సక్రమంగా అందించాలని, ఆయా వార్డు మరియు గ్రామ సచివాలయాల అడ్మిన్ల పర్యవేక్షణలో వీఆర్వోల సహకారంతో నిర్లక్ష్యం వహించకుండా అర్హులైన అందరికీ న్యాయం చేయాలని డిసిబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి స్థానిక నంద్యాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో సి.విశ్వనాథ్ కి వినతిపత్రం అందించడం జరిగినది. స్పందించిన ఆర్డీవోసి. విశ్వనాథ్ గారు అర్హులైన వయోవృద్ధులకు మరియు దివ్యాంగులకు రేషన్ డీలర్ల ద్వారానే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి వెళ్లి సరుకులు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సభ్యులు బాలా తిమ్మయ్య, అబ్దుల్ హామీద్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సేవలో ప్రముఖుల పూజలు.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 2:** మహానంది పుణ్యక్షేత్రంలో ఏపీ ట్రాన్స్కో ఉన్నత అధికారులు శ్రీరామచంద్రమూర్తి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు సోమవారం పూజలు నిర్వహించారు. వీరికి అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం అధికారులు శేష వస్త్రాలతో సత్కరించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కళారాధన వేసవి శిక్షణా శిబిరాల ముగింపు ఉత్సవం.

**ఎన్టీఆర్ పురపాలక టౌన్ హాల్ లో సాయంత్రం ఐదు గంటల నుండి.!**

**కళారాధన రజతోత్సవ వేడుకలలో మొదటి కార్యక్రమం.**

**24వ ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం.**

**పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి గుర్రాల రామకృష్ణయ్య ప్రతిభా పురస్కారాల ప్రదానం.**

**గశిక్షణ పొందిన బాలబాలికల చేత సాంస్కృతిక ప్రదర్శనలు.**



వివరాలు తెలియజేస్తున్న అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్‌రవికృష్ణ.

25th ANNIVERSARY
2000 2025
కళారాధన- నంద్యాల

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూన్ 02: కళారాధన సాంస్కృతిక సంస్థ గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం ముగింపు ఉత్సవం సోమవారం సాయంత్రం ఐదు గంటల నుండి మున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తున్నారు. కళారాధన, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ సంయుక్త నిర్వహణలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక శాఖ సహకారంతో మే 1వ తేదీ నుండి జూన్ రెండవ తేదీ వరకు 300 మంది బాల బాలికలు, యువతకు వివిధ అంశాలలో 30 మంది కోచ్ లతో స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించారు. ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఇదే కార్యక్రమంలోనే పదవ తరగతిలో జిల్లా స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేకంగా ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి గుర్రాల రామకృష్ణయ్య ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేసి ఘనంగా సత్కరిస్తారు.ఈ సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించడానికి కళాభిమానులందరినీ కళారాధన ఆహ్వానిస్తున్నది.

# ఈనెల 4వ తేది "వెన్నుపోటు దినోత్సవాన్ని" విజయవంతం చేయండి.

**బిఎమ్మెల్సీ మరియు నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి పరిశీలకురాలు కల్ప లతా రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాషా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల నాలుగవ తేదీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్ప లతా రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, మాజీ మార్కెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా, ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష నంద్యాల జిల్లా ప్రజలకు వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం నంద్యాల పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి కార్యాలయంలో వెన్నుపోటు దినోత్సవ వాల్పోస్టర్ ను వీరు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..

నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి పరిశీలకు రాలు ఎమ్మెల్సీ కల్ప లతా రెడ్డి మాట్లాడుతూ.... వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 4వ తేదీ "వెన్నుపోటు దినోత్సవాన్ని" నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయక ప్రజలను మోసం చేశారని, సాధ్యం కానీ హామీలను ఇచ్చి వాటిని అమలు చేయక ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితులలో వైఎస్ఆర్ పార్టీ ప్రజలకు అండగా నిలిచి ప్రజల గొంతుకగా మారి ప్రజల తరపున కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి అనేక రంగాలను నిర్వీర్యం చేశారని, ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో వైఫల్యం చెందారని విమర్శించారు.

ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా మాట్లాడుతూ.... ఈ నెల 4వ తేది "వెన్నుపోటు దినోత్సవ" కార్యక్రమాన్ని నంద్యాల పట్టణంలోని ఉదయానంద రెసిడెన్సి నుండి ఉదయం 10 గంటలకు భారీ ర్యాలీగా తరలి వెళ్ళి జిల్లా కలెక్టర్ కార్యాలయమునకు చేరుకొని ప్రజల సమస్యలను, వినతులను జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి దాదాపు ఏడాదికావస్తున్న ప్రజలకు చేసిన మంచి ఎక్కడ కనిపించడం లేదని అన్నారు. 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన నైజాన్ని మరోసారి బహిర్గతం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన మంచి పనుల కంటే చంద్రబాబు నాయుడు మరింత మంచిని, ఎంతో మేళ్లను చేస్తారని నమ్మి ఓట్లను వేసి అధికారం కట్టబెట్టారని, నేడు మోసపోయారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అనేక మందిని వెన్నుపోటు పొడిచారని..అదే పంథాలో రాష్ట్ర ప్రజలను కూడా వెన్నుపోటు పొడిచారని పేర్కొన్నారు. ఇలా అనేక తప్పిదాలు చేసిన చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజల ముందు ఎండగట్టేందుకు "వెన్నుపోటు దినోత్సవాన్ని" నిర్వహించి ప్రజలకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మార్కెడ్ చైర్మన్ పి.పి.నాగిరెడ్డి, ప్రహ్లాద రెడ్డి, దొడ్డ అంజి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, ఎంపీపీ లు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, జిల్లా జనరల్ సెక్రటరీ సోమశేఖర్ రెడ్డి, జిల్లా స్పోక్ పర్సన్ అనీల్ అమృత రాజ్, వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీలు హరి ప్రసాద్, శివ నాగిరెడ్డి, జిల్లా కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్ టీవీ రమణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, డిస్ట్రిక్ట్ డాక్టర్స్ వింగ్ ప్రెసిడెంట్ డా.సుబ్బా రెడ్డి, నంద్యాల లీగల్ సెల్ ప్రెసిడెంట్ ప్రతాప్ రెడ్డి, స్టేట్ విమెన్స్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ డా. శశికళ రెడ్డి, కౌన్సిలర్స్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు..గొడ్డలివేటు పేటెంట్ జగన్ రెడ్డి దే..!

**బికుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా ఆడుతున్న జగన్ ముఠా.**

**బితొలి ఏడాదిలో 10శాతం హామీలను కూడా అమలు చేయని జగన్ ప్రభుత్వం.**

**బిఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70% హామీలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం.**

**బిఐదేళ్లల్లో 85 శాతం హామీలకు ఎగనామం పెట్టిన జగన్ సర్కార్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూన్ 02:** బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్య తన బెరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డి కి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్ ని హత్య చేసి ఆ మైన్ ను రాజారెడ్డి కబ్జా చేశాడుని .. కాంగ్రెస్ ని అడ్డంపెట్టుకొని రూ. లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీ పార్టీని స్థాపించాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఒక ప్రకటన విడుదల చేశారని, ప్రకటనలో వారు మాట్లాడుతూ శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి ఫౌం శివకుమార్ కు వెన్నుపోటు పొడిచాడుని. ఎత్తుకొని పెంచిన బాబాయ్ ని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి వెన్నుపోటు పొడిచాడుని. ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడుని. ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలు ఎగనామం పెట్టి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడని. మద్యపాన నిషేధంపై మాట తప్పి, మడమతిప్పి విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికే వెన్నుపోటు పొడిచాడుని . మెగా డీఎస్సీ హామీ పై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచాడుని. అన్నక్యాంటీన్లు రద్దు చేసి పేదలను, కార్మికులను వెన్నుపోటు పొడిచాడుని . బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచాడు అన్నాడు.

మొదటి నెలలోనే రూ.4 వేలు పింఛన్ పెంచి అమలు చేశామని. నెలకు రూ.2720 కోట్లు.. ఏడాదిలో రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని. 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి... మొదటి సంతకం మాట నిలబెట్టుకున్నామని. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని. ఇప్పటికి కోటి సిలిండర్లు ఇచ్చామని. ఈ పథకం కోసం ఏడాదికి రూ.2684 కోట్లు ఖర్చు చేస్తున్నామని. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టామని. ఇప్పటికి రూ.1200 కోట్లు ఖర్చు చేసి 20 వేల కి.మీ రోడ్లు బాగుచేశామని. మళ్లీ వర్షాలు వచ్చాయి. దెబ్బతిన్న రోడ్లను బాగుచేస్తామని. ఇది నిరంతరం ప్రక్రియ అని . గత ప్రభుత్వం లా వదిలెయ్యంమని. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశామని. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం కింద రూ.259 కోట్లు ఇప్పటికే అందజేశామని. 203 అన్న క్యాంటీన్లు తెరిచామని. . 21 దేవాలయాల్లో నిత్య అన్నదానం ప్రారంభిస్తున్నామన్నారు. చెత్త పన్ను రద్దు చేశామని. గత ప్రభుత్వం పన్ను వేసింది కానీ...83 లక్షల టన్నుల చెత్త తీయలేదని . ధాన్యం రైతులకు గత ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1674 కోట్లు విడుదల చేశామని. కూటమి ప్రభుత్వంలో రూ.990 కోట్లు పంచాయతీలకు కేటాయింపు చేశామని . రూ.4500 కోట్లతో గ్రామాల్లో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామని. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలు పునరుద్ధరించామని. 2025-26 బడ్జెట్ లో బీసీల కోసం రూ.47,456 కోట్లు కేటాయించామని. నాయి బ్రాహ్మణుల వేతనాలు రూ.25 వేలకు పెంచామని. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేశామని. పవర్ లూమ్స 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయించామని. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశామని. సోలార్ విద్యుత్ పథకంలో బీసీలకు 3 కిలో వాట్లకు గాను మొత్తం రూ.98 వేలు సబ్సిడీ అందిస్తున్నామని. అధికారంలోకి వచ్చి తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు పూర్తి చేసిన ప్రభుత్వం మరోకటి లేదని.. సంక్షేమం-అభివృద్ధి సమపాలన లో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారని.. అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి అని.. వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందిని..జగన్ ముఠా దుష్ప్రచారాలు త్రిప్పికొట్టి అభివృద్ధి-సంక్షేమాన్ని నిలబెట్టుకోవాలని తెలిపారు.

# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం.

## -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 02:** జూన్ 02 న స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జయంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ...మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడైన దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జూన్ 2, 1889 జన్మించారు.ఈయన గొప్పసాహసికుడు,కవి, గాయకుడు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆంధ్ర దేశం అంతా తిరిగి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రచారం చేశాడు. నిషేధాన్ని ఉల్లంఘించి బరంపురంలో ఉపన్యాసం చేసినందుకు ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష అనుభవించాడు. తెలుగు నాట జానపద కళారూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాలకృష్ణయ్య కృషి చేశాడు. 'సాధన' అనే పత్రిక నడిపాడు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు– తోలుబొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం,బుట్టబొమ్మలు, కీలుగుర్రాలు, వాలకాలు,గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర,జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీరవిద్యావంతులు మొదలగునవి. గుంటూరులోని సభలో "ఆంధ్ర రత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. జూన్ 10, 1928 లో 40వ ఏటనే గోపాలకృష్ణయ్య మరణించాడు.ఇలాంటి స్వాతంత్ర్యసమరయోధుల అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు

## పంపిణీ పునః ప్రారంభించిన 19 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మున్నా.





**ఆంధ్రప్రగతి నంద్యాల జూన్ 02:**
చౌక బియ్యం పక్కదారి పట్టకుండా ప్రజల కోరిక మేరకు మరల చౌక దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 19 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మున్నా పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గార్ల ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం పోన్నాపురం మరియు పొన్నాపురం కాలనీలోని చౌక ధరల దుకాణలను 19 వార్డ్ టిడిపి ఇంచార్జి షేక్ మున్నా పునః ప్రారంభించి కార్డుదారులకు 5 కిలోల బియ్యము, చక్కెర పంపిణీ చేశారు. అలాగే 65 సంవత్సరాలు పైబడిన వారికి ఇండ్లకు వెళ్లి రేషన్ బియ్యాన్ని ఇస్తామని తెలిపారు.ఈ సందర్భంగా 19 వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ మున్నా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చక్కని పరిపాలన అందించేందుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రజా పంపిణీ వ్యవస్థ పైన ప్రత్యేక శ్రద్ధ వహించారని, ప్రజల నుండి చాలా విన్నపాలు వచ్చిన మీదట అవన్నీ గమనించి మరల చౌక ధరల దుకాణాల ద్వారానే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆ నిర్ణయం మేరకు జూన్ 1వ తేదీ నుండి వినియోగదారులకు చౌక దుకాణాల వద్ద బియ్యం తదితర సరుకులు పంపిణీ చేసే ఏర్పాటు చేశామన్నారు. గతంలో బియ్యం మొత్తం పక్కదారి పడుతుండేదని, చౌక దుకాణాల్లో ఉంటే తాము ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునే అవకాశం ఉండేదని ఎండియు వాహనాలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూసి అన్ని రకాలుగా నష్టపోతున్నామని, అలాగే రేషన్ బియ్యం అక్రమంగా ఏవిధంగా తరలిపోయిందో మనమందరం చూసామన్నారు. చౌక బియ్యాన్ని ఒక పెద్ద స్కామ్ గా చేసిన పరిస్థితి గత ప్రభుత్వంలో ఉందన్నారు. ప్రస్తుతం పారదర్శకంగా చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక నిర్ణయం తీసుకొని ప్రతినెల 15 వ తేదీలోగా ఎప్పుడు కావాలంటే అప్పుడు ప్రజలు సరుకులు తీసుకునే విధంగా వెసులుబాటు కల్పించారన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరల సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఎప్పుడు కావాలంటే అప్పుడు దగ్గరలో ఉన్న చౌక దుకాణానికి పోయి సరుకులు తెచ్చుకునే వెసులుబాటు కల్పించిందన్నారు.ప్రతి వ్యక్తికి 5 కిలోల బియ్యం చొప్పున ప్రభుత్వం ఇస్తుందన్నారు. అర కిలో పంచదార 17 రూపాయలకు, కిలో కందిపప్పు 67 రూపాయలకు అందిస్తున్నామన్నారుగతంలో చౌక దుకాణాల డీలర్లు కూడా చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. అలాగే 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, దివ్యాంగులు, మంచానికే పరిమితమైన వారికి సరుకులను వారి ఇంటి వద్దకే డీలర్ తీసుకొని వచ్చి అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో 38 వ వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు , 15 వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు నాగేశ్వరరావు మరియు పొన్నాపురం, పొన్నాపురం కాలనీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా వేదికలో సమస్యలు పరిష్కారం కావడం లేదు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:**
పాణ్యం మండలం పిన్నాపురం గ్రామ ప్రజలపై గ్రీన్ కో కంపెనీ వారి దౌర్జన్యం అరికట్టాలి అని కలెక్టర్ దగ్గరికి పోతే నేనేం చేయలేను అని వారి దౌర్జన్యాల మీరు ఆపుకోండి అంటూ రైతుల పట్ల అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్,తీరు మార్చుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, జిల్లా నాయకులు పుల్లా నరసింహులుపత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. కలెక్టర్ అంటే ఈ యొక్క జిల్లాకు సుప్రీం ప్రజల యొక్క బాధలు కష్టాలు ఓపికతో తెలుసుకొని ప్రజల యొక్క సమస్యలు పరిష్కారమయ్యే దిశగా తీసుకొని పోవాలి కానీ కలెక్టర్ నేడు ప్రజా వేదికలో ప్రజలు సమస్యలు విన్నవించుకోవడానికి వస్తే వాళ్ల మీద కోపంతో ఊగిపోయారు. జిల్లా కలెక్టర్ ఈ విధంగా చెబితే మేము ఎక్కడికి పోవాలి మా సమస్యలు ఎవరు పరిష్కరిస్తారని ప్రజలు బాధతో ప్రజా వేదిక నుండి వెళ్లిపోవడం జరిగింది. కాబట్టి కలెక్టర్ తన తీరు మార్చుకొని ప్రజలే యొక్క సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు కోరారు. అదేవిధంగా పాణ్యం మండలం పిన్నాపురం గ్రామంలో గ్రీన్ కో కంపెనీ వారి దౌర్జన్యాలు మితిమీరిపోతున్నాయి. రైతులను అనేక రకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారు. ఇప్పటికే రైతుల భూములను బలవంతంగా లాక్కొని అరా కోరా నష్టపరిహారం ఇచ్చి, భూసేకరణ చేసిన దానికంటే ఎక్కువగా రైతుల నుండి భూములు లాగేసుకుంటున్నారు. ఎన్నో సంవత్సరాలుగా పూర్వీకుల నుండి వెళ్లే రహదారిని గ్రీన్కో కంపెనీ వారు రైతుల పొలాలకు వెళ్లి తిరిగి వచ్చేలోగా ముళ్లకంచెతో మూసి వేసినారు. మధ్యలో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో అక్కడే ఉండి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైతులను ఇబ్బందుల గురి చేసే ఇలాంటి చర్యలపై కలెక్టర్ గారు వెంటనే జోక్యం చేసుకోవాలని ప్రజా వేదికలో సిపిఎం పార్టీ నాయకులు కలెక్టర్ ని కోరగా నేనేం చేయలేను మీకు చేతనైతే గ్రీన్ కో కంపెనీ మీద కొట్లాడండి నా దగ్గరకు రావద్దు అంటూ చెప్పారు మీరు కలెక్టర్ , ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలి మీరే ఈ విధంగా కోప్పడితే ఎట్లా అని సిపిఎం పార్టీ నాయకులు కూడా అడగడం జరిగింది. సోలార్ గ్రీన్ కో కంపెనీ పిన్నాపురం రైతులను అనేక రకాల ఇబ్బందులు గురిచేస్తుంది,రైతుల పొలం దారి లో ఏర్పాటు చేసిన ఇనుపకంచెలను తొలగించాలని, రైతులపై గ్రీన్ కో కంపెనీ వారి దౌర్జన్యాలను అరికట్టాలని తమరి ద్వారా కోరుకుంటున్నాము. గ్రీన్ కో కంపెనీ వారి ఆదేశాల మేరకు గ్రామ రైతుల పైన, కార్యకర్తల పైన పోలీసుల వారి దౌర్జన్యం కూడా పెరిగింది. మాట్లాడుదాం రమ్మని పిలిచి అరెస్టు చేసి స్టేషన్లో కూర్చోబెడుతున్నారు. దీనిపైన కూడా చర్యలు తీసుకొని తక్షణమే పిన్నాపురం రైతుల సమస్యలు పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు.

అలాగే 212 సర్వే నంబరు బంజరు భూములకు సాగు చేసుకుంటున్నా అటువంటి రైతులకు పట్టాలిచ్చి జీవనోపాధి కల్పించి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పిన్నాపురం నాయకులు ప్రసాద్, రమేష్, మాసమయ్య, చిన్నస్వామి, శ్రీనివాసులు,పాల్గొనడం జరిగింది.

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి.

**జిల్లా డీఈఓ జనార్ధన్ రెడ్డి కి, వినతిపత్రాన్ని అందజేసిన నేతలు.**

**అక్రమ ఫీజులకు వ్యతిరేకంగా , నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న పాఠశాలలపై పోరాటం.!**

**ఈనెల 10వ తేదీన జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరాహారదీక్ష.!**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:**
జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, వెంటనే జిల్లాల్లో ప్రైవేట్ , కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) జనార్ధన్ రెడ్డి గారికి విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్వీఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ రామినేని రాజునాయుడు , రాయలసీమ స్టూడెంట్స్ అసోషియేషన్ అధ్యక్షులు ఓబులేసు , డి ఎస్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్, ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగసారి సుంకన్న , టి ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాజు లు మాట్లాడుతూ..నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారనీ, ఫీజుల నియంత్రణ చట్టం అమలుకు నోచుకోకపోవడం వల్ల జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడిని కొనసాగిస్తున్నాయని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిస్తూ నిషేధిత పేర్లతో ప్రచారం చేస్తూ, అక్రమ ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలకు ముందు వెనుక ఇంటర్నేషనల్, ఒలంపియాడ్, టెక్నో, ఈ టెక్నో, కాన్సెప్ట్, ఐఐటి, సైనిక్, పబ్లిక్ వంటి పేర్లతో బహిరంగంగా ఫ్లెక్సీలు వేసుకొని ప్రచారం నిర్వహిస్తూ వేలు , లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలో రైట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ద్వారా ఉచిత విద్య పొందిన విద్యార్థుల నుండి ఆక్ట్ కు వ్యతిరేఖంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ వంటి వస్తువులు అమ్మకూడదని నిబంధనలు చెబుతున్నా కూడా అవేమీ తమకు పట్టనట్లు ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలు ప్రదర్శించడం దారుణమన్నారు. ఈనెల 10వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ఎదట విద్యార్థులకు మద్దతుగా కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై ఉక్కు పాదం మోపి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి నేతలు పూల వెంకట్ , హర్ష , చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు కార్మికుల మధ్య జరుగుతున్న హైడ్రామాపై విచారణ జరిపించాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:** మున్సిపల్ ఆఫీస్ అధికారులు కార్మికుల మధ్య హై డ్రామా జరుగుతున్నది సమగ్ర విచారణ జరిపించాలి. మున్సిపల్ ఇంజనీర్ కు చర్యలు తీసుకునే శక్తి చైర్మన్ కు మరియు అసిస్టెంట్ కమిషనర్ కు లేదు ఉండి ఉంటే చైర్మన్ పైన తిరుగుబాటు చేసి వెళ్లినప్పుడు ఎందుకు తీసుకులేకపోయారు కావున ఇది బహిరంగంగా విచారణ జరుపుకుంటే మున్సిపల్ ఆఫీసులో జరుగుతున్న అవినీతి అక్రమాలు అన్ని బయటికి వస్తాయి. ఇంజనీరింగ్ ఈ భాగంలో వాటర్ వర్క్స్ ఫీటర్స్ కార్మికులు మంచినీటి కుళాయిలకు తీసుకునే మామూలు గుంతలు తవ్వుతున్నప్పుడు తీసుకునే మాములు పైపులైన్ మామూలు అన్ని సమగ్రంగా విచారణ జరిపితే ఇప్పుడే వీరి భాగవతం బయటపడి నంద్యాల ప్రజలు అవినీతి అక్రమాల నుండి మున్సిపల్ అధికారులకు అన్యాయం ఉంది కాపాడుకో వచ్చు రాష్ట్ర ప్రభుత్వము 9వ తేదీ ట్రాన్స్ఫర్లు ఉన్నవి అని తెలిపారు. ఈ విధంగా గొడవలు సృష్టించి ట్రాన్స్ఫర్ కావాలని ఆలోచన కొరకు చేశారా ఏ ఒక్క నాయకుడు కూడా పనిచేయకుండా వేతనము జీతము తీసుకోవడం తప్పు ఎవరు సమర్థించరు వీరికి పై మాములు హస్తవాచకం జీతాలు కన్నా ఎక్కువ వస్తాయి ఇది నంద్యాల ప్రజలందరూ తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అంటే కౌన్సిలర్లు చైర్మన్ మంత్రి ఎమ్మెల్సీ కలెక్టర్ మున్సిపల్ ఆఫీస్ కిందిస్థాయి నుండి కమిషనర్ వరకు సమగ్ర విచారణ జరిపి అందరి పైన చర్య తీసుకోవాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు. అని తెలియజేసిన ఆవాజ్ జిల్లా కార్యదర్శి మస్తాన్వలి.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం.!

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 83 ఫిర్యాదులు.**



ఆంధ్ర ప్రగతి కర్నూలు క్రైమ్ జూన్ 02:
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయి.

1) కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో ఇంటర్ చదివిన మా అమ్మాయికి, అబ్బాయికి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఫరూక్ అనే వ్యక్తి రూ. 2 లక్షల 26 వేలు తీసుకొని మోసగించారని కర్నూలు, అరుంధతి నగర్ కు చెందిన డి . ఉమాబాయి ఫిర్యాదు చేశారు.

2) కర్నూలులో ఇంటింటి సర్వే చేయించే ఉద్యోగాలు ఇప్పిస్తామని నెలకు రూ. 26 వేలు జీతం అని చెప్పి రవి, ధనుంజయ్ లు మా ఇద్దరిని నుండి రూ. 3 లక్షలు తీసుకొని మోసం చేశారని కర్నూలు సీతారామ నగర్ కు చెందిన టి . గురు పవన్ భరత్, గురు కిశోర్ వర్మలు ఫిర్యాదు చేశారు. 3) కెనడాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ కు చెందిన అభిలాష్ రూ. 7 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు , బుధవార పేటకు చెందిన అఖిలేష్ ఫిర్యాదు చేశారు. 4) చిట్టీల పేరుతో డబ్బులు కట్టించుకుని కర్నూలు షరీఫ్ నగర్ చెందిన హేమంత్ కుమార్, అతని తల్లి పరమేశ్వరి లు కలిసి మోసం చేశారని కర్నూలు ఆదిత్య నగర్ చెందిన శివ రాఘవాచారి ఫిర్యాదు చేశారు. 5) నా భర్త చనిపోయిన తర్వాత అత్త, మామలు నా పుట్టింటి వారు ఇచ్చిన బంగారు ఆభరణాలు, నా భర్త ఆస్తి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పిల్లల భవిష్యత్తు గురించి , నా జీవనాధారం గురించి ఆలోచించి న్యాయం చేయాలని కర్నూలు సీతారాం నగర్ కు చెందిన ఎస్. మౌలాబి ఫిర్యాదు చేశారు.

6) విడాకులు ఇవ్వకుండానే మొదటి భర్త కు విడాకులు ఇచ్చినానని చెప్పి , నన్ను పెళ్లి చేసుకొని నా డబ్బులు, బంగారం తీసుకొని నన్ను మోసం చేసి న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కర్నూలు మండలం, వెంకాయ పల్లె గ్రామానికి చెందిన అశోక్ కుమార్ ఫిర్యాదు చేశారు.7) కర్నూలు శర్వన్ రియల్ ఎస్టేట్ కు చెందిన ఇషాద్ ఆదిత్య నగర్ లో ప్లాట్ ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకొని రూ. 5 లక్షల 50 వేలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, అశోక్ నగర్ కు చెందిన మంజుల ఫిర్యాదు చేశారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

# కర్నూలు నాల్గవ పట్టణ సిఐ, హెడ్ కానిస్టేబుల్ సస్పెన్షన్...



ఆంధ్ర ప్రగతి కర్నూలు క్రైమ్ జూన్ 02:
కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మధుసూధన్ గౌడ్ ను, కర్నూలు నాల్గవ పట్టణ హెడ్ కానిస్టేబుల్ రవి లను సోమవారం సస్పెండ్ చేస్తూ కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.ఒక కేసు విషయంలో భాధితుని నుంచి రూ. 80 వేలు లంచం తీసుకుంటూ సిఐ, హెడ్ కానిస్టేబుల్ ఏసీబీ పోలీసులకు పట్టుబడి , అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సిఫారసుల మేరకు కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపీఎస్ కర్నూలు నాల్గవ పట్టణ సిఐ మధుసూధన్ గౌడ్ ను, కర్నూలు నాల్గవ పట్టణ హెడ్ కానిస్టేబుల్ రవి లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ఘనంగా కళారాధన వేసవి శిక్షణ శిబిరాల ముగింపు ఉత్సవం..!

**పదవ తరగతి అత్యుత్తమ ర్యాంకర్లకు రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి గుర్రాల రామకృష్ణయ్య ప్రతిభా పురస్కారాల ప్రదానం.**

**అలరించిన బాలల సాంస్కృతిక ప్రదర్శనలు. 25 సంవత్సరాలుగా కళారాధన సేవలు అద్వితీయం: పట్టణ ప్రముఖులు.**

**నంద్యాలలో ఏడాది పాటు రజతోత్సవ రాష్ట్రస్థాయి సాంస్కృతిక వేడుకలు: డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ రవి కృష్ణ.**



జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలు ప్రారంభిస్తున్న ప్రముఖ న్యాయవాదులు రామచంద్రరావు, తులసి రెడ్డి తదితరులు.



చిత్రకళ ప్రదర్శన హస్తకళ ప్రదర్శన ప్రారంభిస్తున్న ప్రముఖ న్యాయవాదులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వెదుర్ల రామచంద్రరావు ,తాటిరెడ్డి తులసిరెడ్డి



నంద్యాల జిల్లా స్థాయి ప్రధమ ర్యాంక్ రాష్టస్థాయి రెండవ ర్యాంకు సాధింన ఇష్రత్ కు రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి ,విద్యావేత్త,గుర్రాల రామకృష్ణయ్య ప్రతిభ పురస్కారం అందిస్తున్న ప్రముఖులు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూన్ 02:**

కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల, నంద్యాల ఐఎంఏ,లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సాంస్కృతిక శాఖ సహకారంతో నెలరోజులపాటు నిర్వహించిన 24 వ ఉచిత లలిత కళల వేసవి శిక్షణ శిబిరం "కళా సాధన 2025 "ముగింపు ఉత్సవం సోమవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ టౌన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ ల నిర్వహణలో జరిగిన ఈ ముగింపు వేడుకలలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి, ప్రముఖ న్యాయవాది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు, మార్క్ ఫెడ్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతి రెడ్డి తులసి రెడ్డి, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త వర్ధం శెట్టి రాజారాం అతిథులుగా పాల్గొని నటరాజు విగ్రహానికి పూలమాలవేసి,జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాన్ని ప్రారంభించారు. తదుపరి శిక్షణ పొందిన బాలలు వేసిన చిత్రకళా ప్రదర్శన, హస్తకళా ప్రదర్శనను అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో నంద్యాల జిల్లా స్థాయిలో ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన లక్ష్మీ ఇంగ్లీష్ మీడియం స్కూల్కు చెందిన ఇష్రత్, బాలాజీ కాంప్లెక్స్ కేశవరెడ్డి స్కూలుకు చెందిన కాత్యాయని, గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన నర్సి రెడ్డి, ప్రభుత్వ పాఠశాలలలో ప్రథమ స్థానం సాధించిన, పాములపాడు మోడల్ స్కూల్ కు చెందిన మల్లన్న, శ్రీశైలం బీసీ వెల్ఫేర్ స్కూల్ కు చెందిన ద్వితీయ స్థానం సాధించిన రమజాన్, ఎల్లా వత్తుల జిల్లా పరిషత్ స్కూల్ కు చెందిన నాగేంద్రబాబు, తృతీయ స్థానం సాధించిన బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ స్కూల్కు చెందిన సుమంత్,పాములపాడు మోడల్ స్కూల్ కు చెందిన యశస్విని లకు రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి విద్యావేత్త గుర్రాల రామకృష్ణయ్య ప్రతిభా పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెదుర్ల రామ చంద్ర రావు మాట్లాడుతూ నంద్యాలలో కళా రంగ వైభవానికీ, చిన్నారులలో కళల పట్ల ఆసక్తి పెంచి ప్రోత్సహిస్తున్న కళారాధన సాంస్కృతిక సంస్థ సేవలు నంద్యాల చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒత్తిడి తట్టుకుని ప్రశాంతంగా, మానసిక ధైర్యంతో విజయాలు సాధించాలంటే కళలు,క్రీడల పట్ల ఆసక్తి కలిగి పాల్గొనడం ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ నెల రోజులపాటు పిల్లలకు ఉచితంగా వివిధ కళల్లో శిక్షణ ఇవ్వడం అభినందనీయం అన్నారు.తులసి రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు కళల పట్ల ఆసక్తిని పెంచడం అవసరమన్నారు.కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు ,డాక్టర్ రవికిష్ణ, క్యాంపు కోఆర్డినేటర్ రంగనాథ్ మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరాలు నిర్వహించడం ఇది 24వ సంవత్సరం అని ప్రతి ఏటా 300 నుండి 400 మంది బాలబాలికలకు 30 మంది శిక్షకులతో 20 రకాల అంశాలలో నెలరోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి శిక్షణానంతరం వారితో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని, ఇవి పూర్తి ఉచితంగా చేస్తున్నామని వీటికి సహకరిస్తున్న నంద్యాల వైద్యులకు, పట్టణ ప్రముఖులకి ధన్యవాదాలు తెలిపారు.

శిక్షణ ఇచ్చిన 32 మంది కోచ్ లకు అతిధులు జ్ఞాపికలు బహుకరించారు. శిక్షణ పొందిన 400 బాలబాలికలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

సభానంతరం శిక్షణ పొందిన బాలబాలికలు ప్రదర్శించిన శాస్త్రీయ, ఆధునిక నృత్యాలు, శాస్త్రీయ, ఆధునిక గానాలాపన, వాద్య సంగీతం, పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కరాటే, తైక్వాండో ప్రదర్శనలు అహుతులను విశేషంగా అలరించాయి.

ఈ కార్యక్రమంలో కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శులు రవి ప్రకాష్ , అన్నెం శ్రీనివాసరెడ్డి, పత్తి రంగనాథ్ ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ కార్యదర్శి శిరిగిరి రమేష్ కోశాధికారి మామిళ్ల నాగరాజు, కళారాధన సంయుక్త కార్యదర్శులు డిసిపి శర్మ, శేష ఫణి,సోమేశుల నాగరాజు,పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన బాలల కరాటే ప్రదర్శన




శిక్షణ పొందిన బాలలతో శాస్త్రీయ నృత్య ప్రదర్శన



చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన




శిక్షణ పొందిన బాలిక కీబోర్డ్ సంగీతం ప్రదర్శన

# పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల ఇళ్ల స్థలాలివ్వాలి.!

**-ఇంటి నిర్మాణాలకు ఐదు లక్షలు కేటాయించాలి.**

**-సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేవరకు సిపిఐ పోరాటం ఆగదు. -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 02:**

రాష్ట్రంలోని పేద ప్రజలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలివ్వాలని, ఇంటి నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేవరకు సిపిఐ పార్టీ పోరాటం ఆగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె. రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలో గృహ లబ్ధిదారులతో కలిసి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ స్థానిక టేక్కె మార్కెట్ యార్డ్ నుండి ఎంఆర్ఓ కార్యాలయం వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎంఆర్ఓ కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నేడు అన్ని మండల కేంద్రాల వద్ద ఇంటి స్థలాలిచ్చి ఇళ్ల నిర్మాణాలకు ఐదు లక్షల రూపాయలు కేటాయించాలంటూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూన్ 12వ తేదీ నాటికి ప్రస్తుత ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి చేసుకుంటుందని కానీ ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఏవైతే హామీలు ఇచ్చిందో వాటిని అమలు చేయాలని లేకుంటే వామపక్ష పార్టీలతో పాటు కలిసి వచ్చే అన్ని పార్టీలతో ముందుకు వెళతామన్నారు. గత వైకాపా ప్రభుత్వం కేవలం సెంటు, సెంటున్నర ఇంటి స్థలాలు 30 లక్షల మందికి ఇస్తామని చెప్పి ఎవరికీ ఇవ్వలేదని రామకృష్ణ ఆరోపించారు. రాష్ట్ర క్యాబినెట్లో తీర్మానం చేసి కూడా నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఇవ్వకపోవడం ఏంటని ఆయన నిలదీశారు. సూపర్ సిక్స్ పథకాల హామీ ఏమైందని, తొలి సంతకం డీఎస్ సిపై చేసి ఇప్పటివరకు డీఎస్సీ నిర్వహణ చేయలేదని ఆయన ఆరోపించారు. దాదాపు ఆరు లక్షల మంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురు చూస్తుంటే 16,000 టీచర్ పోస్టులు ఇప్పుడు వదిలారని, అది కూడా ఈ నెల 6 నుండి 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తల్లికి వందనం పేరిట ప్రతి ఇంట్లో ఇద్దరు, ముగ్గురు ఉంటే కూడా ఇస్తామని చెప్పి ఇంతవరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదని, ఉచిత బస్సు హామీ ఏమైందని నిలదీశారు. ఇంట్లో ఉన్న ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు వేస్తానన్న హామీని సీఎం చంద్రబాబు మరిచినట్లున్నారని ఆయన గుర్తు చేశారు. ఇంతవరకు ఆ హామీ ఊసే ఎత్తలేదన్నారు. నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు ఇస్తామన్నారని అది కూడా ఇంతవరకు అమలు చేయాలేదన్నారు. వీటన్నిటిపై ప్రభుత్వాన్నిసిపిఐ పక్షాన నిలదీస్తామన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయంటూ బియ్యం వాహనాలను నిలిపివేసి తిరిగి రేషన్ షాపుల్లోనే బియ్యం వేస్తున్నారని, రేషన్ కు బదులు డబ్బులు ఇవ్వడం మంచి పద్ధతికాదని, తెలంగాణలో మాదిరి రాష్ట్రంలో కూడా రేషన్ షాపుల్లో సన్నబియ్యం వేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇళ్లు లేని 13 వేల మంది లబ్ధిదారులను గుర్తించారని, కానీ ఇంతవరకు ఎవరికి ఇంటి స్థలాలు కానీ, ఇల్లు కానీ ఇవ్వలేదని, గతంలో తాము సచివాలయాల్లో ఇళ్ల స్థలాల కోసం 2470 మందికి దరఖాస్తు చేయుంచామని, వారికి ఇంటి స్థలాలు వచ్చే వరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకన్న, రాధాకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, మురళీధర్ సోమన్న, భార్గవ్, డి. శ్రీనివాసులు, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి సుశీలమ్మ హరినాథ్ సంజీవులు శాఖా కార్యదర్శులు హబీబ్ చాంద్ బాషా హుస్సేనన్సా తోపాటు అర్జీదారులు పాల్గొనడం







## ఎందరో బలిదానాల ఫలం తెలంగాణ

### పార్టీ కార్యాలయంలో కిషన్ రెడ్డి జెండా ఆవిష్కరణ

హైదరాబాద్:ఎంతో మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలోనూ, ఏడాదిన్న కాంగ్రెస్ పాలనలోనూ తెలంగాణ ఆకాంక్షలు నెరవేరడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. రాష్ట్ర బిజెపి కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం అహింసా పద్ధతిలో సాగింది. ఉద్యమంలో భాజపా కీలక పాత్ర పోషించింది. తెలంగాణకు అనుకూలమని అందరికంటే ముందు నిర్ణయం తీసుకున్న పార్టీ బిజెపిదని అన్నారు. తెలంగాణ వచ్చాక నీళ్ల పేరుతో నిధుల దోపిడీ జరిగింది. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని యువత భావించింది. కేసీఆర్ కుటుంబానికి ఉద్యోగాలు వచ్చాయి కానీ.. యువతకు రాలేదు. ఏ ఆకాంక్షల కోసం ప్రజలు పోరాడారో గత పదేళ్లలో అవి నెరవేరలేదు. మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ ఇవాళ రూ.10 లక్షల కోట్ల అప్పుల్లోకి వెళ్లిందని కిషన్‌రెడ్డి అన్నారు.

--------

## తెలంగాణ అవతరణ దినోత్సవంశుభాకాంక్షల తెలిపిన రాష్ట్రపతి,ప్రధానిఅమిత్ షా, చంద్రబాబు



న్యూఢిల్లీ,: రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆర్థికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధిస్తోంది. ఈ రాష్ట్రం శక్తిమంతమైన పర్యావరణ వ్యవస్థ కలిగి ఉంది. తెలంగాణ ప్రజలు పురోగతిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ.. రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ పురోగతికి లెక్కలేనంత కృషి చేసేలా తెలంగాణ ప్రసిద్ధి చెందింది. గత దశాబ్ద కాలంలో రాష్ట్ర అభివృద్ధికి ఏన్డీయే ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజల మెరుగైన జీవన సౌలభ్యానికి కేంద్రం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గొప్ప సంస్కృతి, కష్టపడి పనిచేసే ప్రజలతో తెలంగాణ ప్రకాశిస్తోందని షా అన్నారు. తెలుగు రాష్ట్రాలు వేరైనా.. తెలుగు ప్రజలు, తెలుగు జాతి ఒక్కటే. తెలుగువారు ఎక్కడున్నా సమున్నతంగా ఎదగాలన్నదే నా ఆలోచన, ఆకాంక్ష. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్న తెలంగాణ ప్రజలకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక
మంగళవారం 3 జూన్ 2025

# ప్రజలు సుఖంగా ఉండడం బాబుకు ఇష్టం లేదు

## ఇంటింటికీ రేషన్ సరఫరా ఎత్తివేతపై కారుమూరి

ఏలూరు,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు సుఖశాంతులతో ఉండటం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విమర్శలు గుప్పించారు. ఇంటికి వెళ్ళి రేషన్ అందించే పద్ధతి తీసేయడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజ్ ది షిప్ ను స్టాక్ ది షిప్ గా మార్చేశారని రేషన్ బియ్యం కోసం వెళ్లి వృద్ధురాలు మరణించిన ఘటన తమను తీవ్రంగా కలిచి వేస్తుందన్నారు. ఏడాది కాలంలో ఒక్కరినైనా రేషన్ వ్యాన్ నిర్వాహకులు అక్రమాలకూ పాల్పడ లేదని, ఏజెన్సీ లో రేషన్ బియ్యం కోసం గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మాజీ మంత్రి కారుమూరి పేర్కొన్నారు.అయితే, గెలిచిన వెంటనే ప్రగల్భాలు పలికిన మంత్రులు.. ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు సకాలంలో డబ్బులు ఇవ్వటం లేదని కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు. డోర్ డెలివరీ వ్యాన్లను కొనసాగించాలి, ఆ సిబ్బందికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సంక్రాతి, దీపావళి రెండింటిని మరచిపోయిన ప్రజలు.. జూన్ 4న వెన్నుపోటు- దినోత్సవం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి నాగేశ్వరరావు చెప్పుకొచ్చారు.

# రోజుకు రెండు వందల ఇళ్ల నిర్మాణం

## లే ఔట్లను ఇంజనీర్లు ఖచ్చితంగా పరిశీలించాలి

## అధికారులును ఆదేశించిన మంత్రి కొలుసు పార్ధసారధి



అమరావతి,:రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గృహాలను ప్రతీ రోజు రెండు వందలు గృహాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అధికారులును ఆదేశించారు. రాష్ట్రంలో నిర్మాణం లో ఉన్న గృహాలు, ఇతర అంశాలు పై సోమవారం మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులుతో సుధీర్గంగా సమీక్షా నిర్వహించారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్, గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. శివ ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధికారులు పాల్గొన్నారు. గృహనిర్మాణ శాఖకు చెందిన అసిస్టెంట్ ఇంజినీర్లు ప్రతీ రోజు కచ్చితంగా లేఔట్ లను సందర్శించి గృహాలను పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవాలని, ఎక్కడైతే సచివాలయం కు చెందిన ఇంజినీరింగ్ అసిస్టెంట్లు- సహకరించక పోతే జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రి సూచించారు. నిర్మాణ సామాగ్రి లబ్ధిదారులకు అందుబాటు-లో ఉంచాలని, నిర్మాణ సామాగ్రిని సమీకరించటానికి అసిస్టెంట్ ఇంజినీర్లు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పూర్తి కానీ గృహాల నిర్మాణాల దగ్గర గృహనిర్మాణ శాఖ సిబ్బందికి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల మధ్య సమన్వయం ఉండాలని, జిల్లా అధికారులు అందరు నిర్మాణాల పురోగతి పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి తెలియచేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న గృహాలను 2026సంవత్సరం మార్చి నాటికి పూర్తి చేయాలని, దానికి అనుగుణంగా అధికారులు సిబ్బంది పనిచేయాలని మంత్రి పార్ధ సారధి ఆదేశించారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్ జైన్ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న గృహాల పురోగతిని వివరించారు.

----

# కోవిడ్ పరీక్షల సామర్ధ్యాన్ని పెంచాలి

## అధికారులకు కృష్ణబాబు ఆదేశం



అమరావతి,: కొన్ని రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో కొవిడ్ పరీక్షల సామర్ధ్యాన్ని పెంచాలని వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో తక్కువ స్థాయిలో కొవిడ్ కేసులు నమోదవుతున్నాయని, జ్వరం వంటి రోగ లక్షణాలతో ప్రభుత్వ సర్వజనాసుపత్రులకు వస్తున్న వారికి నియమాల మేరకు కొవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. కొవిడ్ పరీక్షలు చేయడానికి అవసరమయ్యే విటిఎం(వైరల్ ట్రాన్స్‌మిషన్ మీడియా) కిట్లు-, ఆర్ ఎన్ఏ ఎక్స్ట్రాక్షన్ కిట్లు- మరియు ఆర్‌టిపిసిఆర్ కిట్ల లభ్యతపై శ్రీ కృష్ణబాబు వాకబు చేశారు. రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తిపై వెలగపూడిలోని ఏపి సచివాలయంలో ఆయన సోమవారం నాడు సమీక్షించారు. పరిస్థితిని బట్టి కొవిడ్ పరీక్షలు పెంచే దిశగా రోజుకు వెయ్యి మందికి పరీక్షలు చేసేందుకు తగు చర్యల్ని చేపట్టాలని శ్రీ కృష్ణబాబు ఆదేశించారు. పాత జీజీహెచ్ లలో రోజుకు 100 చొప్పున, కొత్త జీజీహెచ్ లలో రోజుకు 50 చొప్పున పరీక్షలు చేసేందుకు అవసరమైన కిట్లు- ఏర్పాటు- చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ మేరకు నెల రోజులకు అవసరమయ్యే కిట్లను ఏర్పాటు- చేయాలని ఆయన ఆదేశించారు. వివిధ జీజీహెచ్ లలో ఉన్న విఆర్‌డియల్ పరీక్షా శాలలు, ఆక్సిజన్ ఎ÷-లాంట్లను అవసరాల మేరకు అందుబాటు-లో ఉండేలా ముందస్తు చర్యల్ని తీసుకోవాలని శ్రీ కృష్ణబాబు సూచించారు. ఈ సమావేశంలో వివిధ రకాల పరీక్షా కిట్లు, పిపిఇ (పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్), మందులు, వెంటిలేటర్లు మరియు ఎన్95 మాస్కుల లభ్యతను సమీక్షించారు. ప్రస్తుతం 2 లక్షలకు పైగా అందుబాటులో ఉన్న పిపిఇ కిట్లు-, 60 వేలకు పైగా అందుబాటులో ఉన్న విటిఎం కిట్లను అవసరాల మేరకు వివిధ జీజీహెచ్ లకు అందజేయాలని ఆయన సూచించారు. వివిధ రాష్ట్రాల్లో కొవిడ్ వ్యాప్తి, రోజువారీ పరీక్షల తీరును నిశితంగా గమనించాలని, రాష్ట్రంలో గత పది రోజులుగా బయటపడ్డ కొవిడ్ కేసుల వైనాన్ని విశ్లేషించాలని ఆయన ఆదేశించారు. సంబంధిత విభాగాలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎటు-వంటి పరిస్థితినైనా సమర్ధవంతంగా ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రస్తుత తరుణంలో జీజీహెచ్ లలో అవసరాల మేరకు కొవిడ్ పరీక్షలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని, పరిస్థితిని బట్టి ఇతర ప్రభుత్వాసుపత్రుల్లో ఈ ఏర్పాటు- చేయాల్సి ఉంటుందని కృష్ణ బాబు తెలిపారు. ఈ సమావేశంలో ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జి.వీరపాండియన్, ఎపిఎంఎస్ ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ వి.గిరీశ, డిఎంఇ డాక్టర్ నరసింహం, డియస్‌హెచ్ డాక్టర్ ఎ.సిరి, డిపి హెచ్ డాక్టర్ పద్మావతి పాల్గొన్నారు.

# విశ్వవేదికపై అగ్రగామిగా తెలంగాణ

## అవతరణ దినోత్సవంలో శ్రీధర్ బాబు



కరీంనగర్,**ఆంధ్ర ప్రగతి జూన్ 2:** విశ్వవేదికపై తెలంగాణను అగ్రగామిగా నిలబెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జాతీయ జెండాను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తున్నామని ప్రకటించారు. తెలంగాణకి వేల కోట్ల పెట్టు-బడులు సాధిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ ఈవెంట్స్‌ను నిర్వహించామని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాజకీయం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. తెలంగాణలో ఇతర పార్టీలకి మనుగడ లేదని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్‌ల డ్రామాను ప్రజలు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని కవిత చెప్పిందని గుర్తుచేశారు. తమకు బలమైన నాయకత్వం ఉందని స్పష్టం చేశారు. ఎవరు కుట్రలు చేస్తున్నారో బీఆర్ఎస్, బీజేపీ నేతలు తేల్చుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# బండారు జయలక్ష్మి పై జరిగిన దాడికి పూర్తి బాధ్యత తలమంచి ఎస్.ఐ దే.!

**ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 02:**

కొండాపురం మండలం తిరుమలాయపల్లె గ్రామ నివాసి బండారు జయలక్ష్మీ పై జరిగిన దాడి తలమంచిపట్నం పోలీసు స్టేషన్ ఎస్.ఐ గారిదే అని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ తెలిపారు. ఈ రోజు బాధిత మహిళ జయలక్ష్మితో పాటు మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి కలిసి కడప జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల పరిష్కార వేదికలో జయలక్ష్మి పై జరిగిన దాడి సంఘటన గురించి అర్జీ ఇవ్వడం జరిగినది.వివరాల్లోకి వెళితే బండారు జయలక్ష్మి ఏ మైల జయలక్ష్మి %ఎ/శీ% మైల శ్రీనివాసులు, వయసు 39 సంవత్సరాలు, కొండాపురం మండలం తిరుమలాయపల్లె నివాసి. ఆమెకు 17 సంవత్సరాల క్రితం మైలవరం మండలం గంగుల నారాయణ పల్లె గ్రామ నివాసి అయిన మైల నారాయణ కుమారుడు మైల శ్రీనివాసులతో పెద్దల సమక్షంలో వివాహం జరిగినది. వివాహం అయిన ఆరు సంవత్సరాల తర్వాత వారి మధ్య గొడవలు జరిగి పెద్ద మనుషుల సమక్షంలో విడిపోయారు. వాళ్ళు విడిపోయి దాదాపు పది సంవత్సరాలు అయినది. అయితే వారు విడిపోయే సమయంలో జయలక్ష్మి భర్తకు ఇచ్చిన కట్నం మరియు బంగారు తిరిగి ఇవ్వడానికి అతని వద్ద డబ్బులు లేవని, పైగా భరణం ఇవ్వడానికి కూడా డబ్బులు లేవని మైల శ్రీనివాసులు సర్వే నెంబరు 1241లో తనకున్న రెండు ఎకరాల పదకొండు సెంట్ల వ్యవసాయ భూమిని జయలక్ష్మి పేరు మీద 24.4.2015 వ తేదీన రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చి, పెద్దల సమక్షంలో విడాకులు తీసుకొని అతను మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. 2015 వ సంవత్సరం నుండి జయలక్ష్మి కొండాపురం మండలం తిరుమలాయ పల్లె గ్రామంలోని తన పుట్టింటిలో ఉంటూ ఆమె భూమిని సాగు చేసుకుంటూ జీవనం చేస్తుంది. ఇప్పటికి ఆమె భర్తతో విడిపోయి పది సంవత్సరాలు అయినది. అయితే



ఇప్పుడు ఆమెకు ఇచ్చిన చేనుకు ధర వచ్చినదని ఎలాగైనా జయలక్ష్మి కి చెందిన చేను కబ్జా చేయడానికి ఆమె మాజీ భర్త అతని రెండవ భార్య కృష్ణవేణి అతని అన్న కలిసి చేను ఇవ్వమని బంధువులతో చెప్పి పంపిస్తున్నారు. ఇవ్వకుంటే చంపుతామని జయలక్ష్మిని బెదిరిస్తున్నారు. ఈ విషయమై 2024 సంవత్సరంలో జిల్లా ఎస్పీకి ప్రజా వినతుల పరిష్కార వేదికలో ఫిర్యాదు ఇవ్వగా ఎస్పీ కొండాపురం సిఐకి ఎండార్స్మెంట్ చేసి జయలక్ష్మిని వెళ్లి కలవమన్నారు. ఆమె కొండాపురం సిఐని కలవగా సి.ఐ మాజీ భర్త మైల శ్రీనివాసులను పిలిపించి మందలించగా "నేను జయలక్ష్మి జోలికి వెళ్ళను, చేను జోలికి వెళ్ళను " అని సీఐతో చెప్పినారు. కొన్ని రోజులు మౌనంగా ఉండి తిరిగి మైల శ్రీనివాసులు జయలక్ష్మి ఎక్కడికి వెళ్తే అక్కడికి వస్తూ, ఆమె వెంట పడుతూ లంజదానా చేను ఎట్లా వేసుకుంటావో చూస్తా, చేను దగ్గరికి వస్తే అక్కడే చంపి పూడ్చి పెడతా లంజా, అంటూ ఆమెను బెదిరిస్తూ వేధిస్తున్నాడు. ఒంటరి మహిళ అయిన జయలక్ష్మి చిన్నకోమెర్ల గ్రామానికి (30 కిలోమీటర్ల దూరం) వెళ్ళి చేను చేసుకోలేక చిన్నకొమెర్ల నివాసి అయిన పెద్ద రంగడు అనే వ్యక్తికి గుత్తకు ఇవ్వడం జరిగినది. అయితే 30.4. 2025 వ తేదీన మైల శ్రీనివాసులు, అతని భార్య కృష్ణవేణి, అతని అన్న వెంకటరాముడులు కలిసి దౌర్జన్యంగా చేనులోకి వచ్చి నాగలికి ఎద్దులు కట్టి దున్నినారు.ఆ విషయం తెలిసి జయలక్ష్మి 100 కి కాల్ చేస్తే తలమంచిపట్నం పోలీసులకు చెప్పి పంపించారు. పోలీసులు మైల శ్రీనివాసులను మందలించి పంపించారు. అయితే తలమంచిపట్నం ఎస్సై లేరని మూడు రోజుల తర్వాత వస్తారని, అప్పుడు వచ్చి కలవండి అని చెప్పినారు. తర్వాత ఎస్సైని కలిసి జయలక్ష్మి చేను రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు మైలవరం మండల తహశిల్దారు ఇచ్చిన రిపోర్టు చూపించగా అంతట %వా.×%. గారు " ఇవి ఎందుకు పనికిరావని, ఇలాంటివి 100 డాక్యుమెంట్లు పుట్టించవచ్చు అని" ఎగతాళిగా మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అని ఆమె అన్నారు. ఆ తర్వాత మే నెల మొదటి వారంలో జయలక్ష్మి గుత్తకి ఇచ్చిన వ్యక్తి పెద్ద రంగడు ను తలమంచి పట్నం పోలీసు స్టేషను %వా.×%. లక్ష్మీ నారాయణ గారు స్టేషనుకు పిలిపించి నీవు జయలక్ష్మి చేను గుత్తకు వేసుకుంటే, నీ మీద రౌడీషీట్ తెరుస్తా నా కొడకా అని బెదిరించి పెద్దరంగడితో గుత్తకు వేసుకోను అని వ్రాయించు కున్నారు. గుత్తకు తీసుకునే వ్యక్తిని స్టేషనుకు పిలిపించి అతని చేత రిటర్న్ స్టేట్మెంట్ తీసుకొని గుత్తచేసుకోకుండా ఊరిలో ఎవ్వరు కూడా చేన్లోకి వచ్చి పని చేయకుండా ఒంటరి మహిళ అయిన జయలక్ష్మిని ఈ విధంగా వేధించడం వెనుక ఎస్.ఐ గారికి ఉన్న ఇంట్రెస్ట్ ఏంటి? అని ఆమె ప్రశ్నించారు. ఈరోజు మైల శ్రీనివాసులు జయలక్ష్మిని చంపుతానంటు బెదిరిస్తున్నాడు అంటే, దీని వెనుక తలమంచి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ గారి అండ ఉంది. ఒకవేళ భవిష్యత్తులో జయలక్ష్మి పై ఏ విధంగా దాడి జరిగినా దానికి తలమంచి పట్టణ పోలీసు స్టేషను ఎస్.ఐ గారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె అన్నారు. ఎస్.ఐ గారి ప్రవర్తన పై న్యాయస్థానం లో చట్టపరంగా పోరాడుతామని జయలక్ష్మికి న్యాయం జరిగేంతవరకు ఆమె చేస్తున్నటువంటి న్యాయ పోరాటానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక అండగా ఉంటుందని ఆమె తెలియజేశారు.

# రాష్ట్రంలో నియంత పాలన

**ఆటవిక పాలనతో ప్రజల బెంబేలు**

**అక్రమ కేసులతో భయభ్రాంతులు సృష్టించే యత్నం**

**రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ పోలీస్ వ్యవస్థ దుర్వినయోగం**

**నందిగం, కాకాణి, వల్లభనేనిల అరెస్టులు దారుణం**

**నందిగం సురేశ్‌ను జైలులో పరామర్శించిన సజ్జల**



గుంటూరు,**ఆంధ్ర ప్రగతి జూన్ 2:** ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను మాజీమంత్రి రాంబాబుతో కలసి ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. రెడ్‌బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం అత్యంత ప్రమాదకరమనే విషయాన్ని చంద్రబాబు గ్రహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాల ప్రకారం పనిచేయాల్సిన పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే ఏర్పడే దారుణాలను ఇప్పటికే రాష్ట్రం అంతా చూస్తున్నారని అన్నారు. దీనిపై పౌరసమాజం కూడా గళం విప్పాలని, లేని పక్షంలో సమాజానికే రక్షణం లేకుండా పోతుందని సజ్జల ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఎన్నికల ఫలితాలు ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో హింసాకాండ ప్రారంభమైంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే లోగానే రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలతో టీడీపీ శ్రేణులు చెలరేగిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటి కొనసాగింపుగా పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం, అరెస్టులు చేయించడం వంటి రాజ్యహింస ప్రారంభించారు. ముందుగా సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై అధికార దుర్వినియోగంకు పాల్పడుతూ పోలీసుల ద్వారా తప్పుడు కేసులు బనాయించారు. పెద్ద ఎత్తున వారిని అరెస్ట్ చేసి జైలుపాలు చేశారు. తరువాత దశలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దృష్టి సారించారు. అసలు ఎటు-వంటి తప్పు చేయకపోయినా సరే, ఒక ప్రణాళిక ప్రకారం స్క్రిప్ట్ సిద్దం చేయడం, దానికి అనుగుణంగా అరెస్టులు, జైళ్ళకు పంపడం చేస్తున్నారు. ఇక మూడోదశలో భాగంగా సామాన్యులు, జర్నలిస్ట్‌లపై కూడా రాజ్యహింసను ప్రయోగిస్తున్నారు. ఈ మొత్త వ్యవహారానికి చట్టాలకు అనుగుణంగా పనిచేయాల్సిన పోలీస్ వ్యవస్థను, రాజకీయ ఒత్తిళ్ళతో ఇష్టారాజ్యంగా పనిచేయాలంటూ ప్రోత్సహించారు. దాని పరిణమాలే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రర్. ఇది ఇలాగే కొనసాగితే మొత్తం సమాజమే అశాంతిమయం అవుతుంది. రక్షించాల్సిన పోలీసులే చట్టాలను తమ చెప్పుచేతల్లోకి తీసుకుని, ఇష్టం వచ్చినట్లు- వ్యవహరిస్తే ప్రజలకు రక్షణ లేని పరిస్థితి ఎదురవుతుంది. తక్షణం పౌరసమాజం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ విపరిణామాలు ప్రజాస్వామిక వ్యవస్థకే చేటు- కలిగిస్తాయన్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ మీద పన్నెండు కేసులు నమోదు చేశారు. తప్పుడు కేసులో అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. ఒకదాని తరువాత మరొకటి చొప్పున కేసులు నమోదు చేయడం, బెయిల్ పై బయటకు రాగానే పాత కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపడం చేస్తున్నారు. పార్టీ నాయకుడు తురకా కిషోర్ మీద కూడా ఇలాగే గతంలో జరిగిన సంఘటనలను తవ్వితీసి, వాటికి బాధ్యుడుగా చూపుతూ అర్థంలేని ఘటనల్లో అరెస్ట్ చూపుతున్నారు. ఆయన బెయిల్ తెచ్చుకునేందుకు సిద్దపడుతుండటంతో, బయటకు రాగానే మరో పీటీ- వారెంట్‌తో సిద్దంగా ఉన్నారు. ఎటు-వంటి ఆధారాలు లేకుండా ఒక స్క్రిప్ట్ ను సిద్దం చేసుకుని దాని ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారు. రాజకీయ అవసరాల కోసం పోలీసులను వినియోగించుకోవడం మొదలుపెట్టడంతో మొత్తం పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది. దానికి నిదర్శనమే తెనాలిలో ముగ్గురు యువకులను నడిరోడ్డుపై పట్టపగలు సీఐ స్థాయి అధికారులే లాఠీలతో హింసించడం. ఎక్కడో ఆటవిక రాజ్యం ఉన్న దేశాల్లో ఇటు-వంటి సంఘటనలు జరుగుతాయని తెలుసు. కానీ ప్రజాస్వామిక వ్యవస్థలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు, న్యాయస్థానాలు చేసే విచారణను, నేర నిర్ధారణను, శిక్షను కూడా తామే అమలు చేస్తున్నారు. అలాంటప్పుడు ఇక న్యాయ వ్యవస్థ ఎందుకు ఉన్నట్లు మొత్తం రాజకీయ నాయకత్వం ఇచ్చిన దన్నుతో పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు. రాష్ట్ర సీఎం, ఆయన కుమారుడు స్వయంగా రెడ్‌బుక్ పాలనను సాగిస్తున్నామని బహిరంగంగా ప్రకటించి, దాని ప్రకారం పనిచేసిన వారికే రివార్డులు ఉంటాయని చెప్పడం వల్లే ఇటు-వంటి దారుణమైన పరిణామాలు జరుగుతున్నాయి. దీనినే కొనసాగితే సమాజంలో అరాచకం ప్రబలుతుంది. సామాన్యుడు బతకడమే కష్టమవుతుందన్నారు. నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. దానిపై ఇద్దరు ఎమ్మెల్సీలు, కాకాణి కుమార్తె జిల్లా కలెక్టర్‌ను కలవడానికి వెడితే వారిపైన కూడా కేసులు పెట్టడం చూస్తుంటే, ఇక ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానమే కలుగుతోంది. ఇటు-వంటి దుష్ట సంప్రదాయం తమను కూడా చుట్టు- ముడుతుందనే ఆలోచన చంద్రబాబుకు కలగడం లేదు. చట్టాలను పక్కకుపెట్టి, ఒక మాఫియా సైన్యాన్ని తయారు చేసుకుంటు-న్నారు. తాము చెప్పినట్లు- వినని వారిని వీఆర్‌కు పంపడం, సస్పెండ్ చేయడం వంటివి చేస్తున్నారు. ఇటువంటి తప్పుడు కేసులపై న్యాయపోరాటం చేస్తాం. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితిని దారుణమైన స్థితికి తీసుకువచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో హరికృష్ణ అనే యువకుడిని అరెస్ట్ చేసి స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురి చేశారు. పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి తన కుమారుడిని చూపించమంటే, అసలు మా ఆధీనంలోనే లేదని పోలీసులు జవాబు చెప్పారు. స్టేషన్ వద్ద నుంచి వెళ్ళకపోతే హరికృష్ణ కుటుంబ సభ్యులపైనే కేసులు పెడతామని పోలీసులు బెదిరించారు. హరికృష్ణపై ఏకంగా హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మేజిస్ట్రేట్ వద్ద తనను హింసించారని చెబితే ఆయనను ఆసుపత్రికి పంపారు. ఆ ఆసుపత్రిలోని వైద్యాధికారులను పోలీసులకు అనుకూలంగా రిపోర్ట్ ఇవ్వాలంటూ ఒత్తిళ్లు వస్తున్నాయి. హరికృష్ణ నడవలేని స్థితిలో ఉన్నారు. ఇప్పటి వరకు హరికృష్ణను కలిసేందుకు ఆయన తల్లిదండ్రులకు, కుటు-ంబసభ్యులకు కనీసం ములాఖత్ కూడా ఇవ్వకుండా కక్షసాధిస్తున్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిని వదిలేసి, ఎవరిమీద ఫిర్యాదు ఇచ్చారో వారితోనే ఫిర్యాదు తీసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. పులివెందులలో వైఎస్సార్‌సీపీ వారిపై ఇలాగే హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. వెన్నుపోటు- దినం(÷ఎుషషష ఉశప) పేరుతో శాంతియుతంగా నిరసనలు చేపడతామంటే ఈ ప్రభుత్వం భయపడుతోంది. వాటికి అనుమతులు ఇవ్వకూడదని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రజల్లో పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. చంద్రబాబు ఏడాది దుష్ట పాలనకు ప్రజల నుంచి వ్యక్తమయ్యే నిరసనలను అడ్డుకోలేరని సజ్జల స్పష్టం చేశారు.

# షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు కృషి

## ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్

అమరావతి,**ఆంధ్ర ప్రగతి జూన్ 2:** రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కోసం తన శాయశక్తులా కృషి చేస్తానని ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ అన్నారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ 4వ ఫ్లోర్ గల ఎస్సీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కుటుంబ సభ్యుల మధ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాకు చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు.. రాష్ట్రంలోని ఎస్సీల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని పనిచేస్తానన్నారు.. గతంలో ఎన్నడూ లేనివిధగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.. రాష్ట్రం లోని దళితులందరూ కూటమి పాలనలో ఏంతో సంతోషంగా ఉన్నారని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలేనన్నారు. గతంలో రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ- కేసులు



పెరిగాయన్నారు.. రాజకీయాలకు, కుల, మతాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందన్నారు.. సమసమాజ నిర్మాణానికి ముఖ్యమంత్రి నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని చైర్మన్ కేఎస్ జవహర్ తెలిపారు. ముందుగా ఆర్టీసీ మాజీ చైర్మన్ వర్ల రామయ్య మాట్లాడుతూ ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కేఎస్ జవహర్ ను నియమించటం దళితులందరికీ సంతోషదాయక మన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు, ఎమ్మెస్ రాజు, బూర్ల రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా లు పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్ కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ డిప్యూటీ- డైరెక్టర్ బత్తుల జీవపుత్ర కుమార్, చైర్మన్ పీ.ఎస్ ఎల్.ఎమ్ కిషోర్, తదితరలు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ఏర్పాటు చేసిన అభినంధన కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తంగిరాల సౌమ్య, వేగుళ్ల జోగేశ్వరావు, పితాని సత్యారాయణ, ఎస్సీ మాల సంక్షేమ సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయకుమార్, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని చైర్మన్ ను బొకేలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వీరమల్లు ట్రైలర్ కోసం ఆత్రుత



పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు కోసం ఫ్యాన్స్ ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అనేక వాయిదాల తర్వాత జూన్ 12న మూవీ రిలీజ్ చేస్తున్నారు. కానీ ఇంకా ప్రమోషన్లు స్టార్ట్ చేయలేదు. ట్రైలర్ విడుదల కోసం ఫ్యాన్స్ నుంచి ఒత్తిడి వస్తోంది. ఇంకా పది రోజులే ఉంది.. ఇంకెప్పుడు రిలీజ్ చేస్తారంటూ ఫ్యాన్స్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నిర్మాత ఏఎం రత్నం ట్రైలర్ రిలీజ్ డేట్ మీద క్లారిటీ- ఇచ్చారు. ఫ్యాన్స్ ఆవేదన నాకు తెలుసు. వారు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. కానీ సెకండ్ హాఫ్ లో సీజీ వర్క్ చాలా పెండింగ్ ఉంది. ఆ పనులు స్పీడ్ గా సాగుతున్నాయి. అతి త్వరలోనే వాటిని కంప్లీట్ చేసి రిలీజ్ చేస్తాం అన్నారు ఆ పనులన్నింటినీ దృష్టిలో పెట్టుకునే సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించాం. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు టైమ్ పడుతుంది' అంటూ నిర్మాత చెప్పారు. చూస్తుంటే రెండు మూడు రోజుల్లో ట్రైలర్ రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. పవన్ కల్యాణ్ కూడా ప్రమోషన్లలో పాల్గొనేందుకు డేట్స్ కేటాయించాడంట. రెండు కీలక ఇంటర్వ్యూలు, మూడు భారీ ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమా కోసం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా ఈవెంట్లు ప్లాన్ చేస్తున్నారని టాక్.

# కాలానుగుణంగా నటులు మారాల్సిందే



**నటి విద్యాబాలన్**

బాలీవుడ్ నటి విద్యా బాలన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి 22 సంవత్సరాలు అయినా.. ఇప్పటికీ తనదైన అభినయంతో వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటూ వస్తున్నది. హిందీతో పాటు- బెంగాలీ, మలయాళం, తమిళ భాషల్లోనూ తన ప్రతిభను చాటిన ఆమె.. 2019లో తెలుగు సినీరంగంలోకి 'ఎన్టీఆర్: కథానాయకుడు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'జటాధర' అనే సినిమాలో ఓ ముఖ్యపాత్రలో కనిపించనున్నారు. విద్యా బాలన్ తన అభిప్రాయాలను కూడా నిర్భయంగా వ్యక్తపరుస్తూ వస్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. సినీ పరిశ్రమలో మార్పులు అనివార్యమని, కాలానుగుణంగా నటీనటులూ మారాలని ఆమె సూచించారు. ముఖ్యంగా హీరోయిన్లు అవకాశాలను బట్టి తమను తాము కొత్తగా ఆవిష్కరించుకుంటూ ఉండాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. అప్పుడే వారు దీర్ఘకాలం పరిశ్రమలో కొనసాగగలరని.. లేకపోతే అభిమానులకు దూరవుతారని.. ఫేడవుట్ అవుతారని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడుతూ, చిన్నతనంలో తాను చాలా అల్లరి చేసేవాడినని, రాత్రిళ్లు మేలుకొని ఉండటం తన అలవాటని, ఆ అలవాటు-ను విడిచిపెట్టడం పెద్ద సవాలుగా మారిందని చెప్పారు. సినిమాలు తన జీవితంలో కీలకపాత్ర పోషించాయని, అవే తనను పూర్తిగా మార్చేశాయని వెల్లడించారు. పెళ్లి తర్వాత కూడా సినిమాలలో కొనసాగడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా.. విద్యా బాలన్ చివరిసారిగా భూల్ భూలైయా 3 మూవీలో కనిపించారు.

# ఖరీదైన వస్తువులకు నేను దూరం : మృణాల్



మనకు తెలిసి సెలబ్రిటీల లైఫ్ అంటే లగ్జరీ గుర్తుకు వస్తుంది. వారు మామూలుగా చిన్న చిన్న బ్రాండ్స్ వాడారు. అన్ని బ్రాండెడ్ వస్తువులనే ఎక్కువగా వాడుతుంటారు. కాస్ట్లీ వాచ్‌లు, కారులు, బట్టలు ఇలా ప్రతి ఒక్కటి లక్షల్లోనే ఉంటాయి. ఆ మధ్య త్రిష ఈవెంట్లకు రెండు లక్షల డ్రెస్ వేసుకొచ్చింది. అయితే మృణాల్ మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుందట.. 'సీతారామం' సినిమా ద్వారా పరిచయమైన ఈ హీరోయిన్ ఆ తర్వాత 'హాయ్ నాన్న' చిత్రంతో మంచి విజయం అందుకుంది. ప్రస్తుతం పాత్రలకు ప్రాధాన్యత ఉన్న చిత్రాలు ఎంచుకుంటూ దూసుకుపోతుంది. అయితే..తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకి డ్రస్సుల పైన ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం ఇష్టం ఉండదని.. ఇప్పటివరకు కొన్ని నా ఖరీదైన డ్రెస్ కేవలం 2000 అని చెప్పుకొచ్చింది. ఇద్దంతా నమ్మశక్యంగా లేదు కదా.. ఎందుకంటే ఈ మధ్య కాలంలో నార్మల్ పీపులే వేలకు వేల డ్రేస్‌లు వేసుకుంటున్నారు. ఒక స్టార్ హీరోయిన్ అయి ఉండి ఇలా మాట్లాడటం చూసి.. 'ఈ హీరోయిన్ ఇంత పొదుపరిలా ఉంది' అని కామెంట్ లో పెడుతున్నారు అభిమానులు. కొంతమంది మాత్రం మృణాల్ చెప్పింది నిజమే అని.. తను డబ్బు విలువ తెలిసి ప్రవర్తిస్తుందని అభినందిస్తున్నారు.



# రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలపై రచ్చ వద్దు

## సోషల్ మీడియా ప్రచారాలపై నటుడు అలీ

తెలుగు సినిమా పరిశ్రమలో సీనియర్ నటుడిగా, కామెడీ కింగ్‌గా పేరొందిన రాజేంద్ర ప్రసాద్ ఇటీవల దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకల్లో కమెడియన్ అలీపై అనుచిత వ్యాఖ్యలు చేసి వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజేంద్ర ప్రసాద్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ఈ వివాదంపై కమెడియన్ అలీ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు, రాజేంద్ర ప్రసాద్‌ను సమర్థిస్తూ మీడియాను ఉద్దేశించి కీలక సందేశం ఇచ్చారు. రాజేంద్ర ప్రసాద్ గారికి మాట తూలింది. సరదాగా అన్నారు, దీన్ని తీసుకుని మీడియా మిత్రులు వైరల్ చేస్తున్నారు. ఆయన మంచి ఆర్టిస్ట్, ఆయన దుఃఖంలో ఉన్నారు. ఇటీవలి కాలంలో ఆయనకు అమ్మ లాంటి కూతురు చనిపోయింది. అందుకోసం ఆయన కావాలని చెప్పింది కాదు. కావాలని ఈ విషయంలో రచ్చ చేయకండి, ఆయన పెద్దాయన అని అన్నారు. అలీ ఈ స్పందనలో రాజేంద్ర ప్రసాద్‌ను సమర్థిస్తూ, ఆయన వ్యాఖ్యలు సరదాగా చేసినవేనని, దాన్ని అతిగా పెద్దది చేయొద్దని మీడియాను కోరారు.



# రెండు భారీ టార్గెట్స్ తో శర్వానంద్..!

యువ హీరో శర్వానంద్ మనమే తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చి ఈసారి ఒకేసారి రెండు భారీ సినిమాలతో రాబోతున్నాడు. అందులో ఒకటి మళ్లీ తన మార్క్ ఎంటర్టైనర్ ప్రాజెక్ట్ తో వస్తుండగా మరొకటి మాస్ ఎంటర్టైనర్ తో వస్తున్నాడు శర్వానంద్. శర్వానంద్ హీరోగా శ్రీవిష్ణుతో సామజవరగమన తో హిట్ అందుకున్న డైరెక్టర్ రామ్ అబ్బరాజు డైరెక్షన్ లో వస్తున్న సినిమా నారి నారి నడుమ మురారి. ఈ సినిమాలో శర్వానంద్ సరసన సంయుక్త మీనన్, సాక్షి వైద్యలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు.ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ సాంగ్ ఆడియన్స్ ని అలరించింది. ఇక దీనితో పాటు శర్వానంద్ సంపత్ నంది కాంబినేషన్ లో భోగి అనే సినిమా వస్తుంది. ఈ సినిమా మాస్ యాక్షన్ మూవీగా రాబోతుంది. సంపత్ నంది ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ చేస్తున్న ప్రాజెక్ట్ కాబట్టి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. ఈమధ్యనే రిలీజైన భోగి ఫస్ట్ గ్లింప్స్ తోనే అదుర్స్ అనిపించారు. శర్వానంద్ ఈ రెండు సినిమాల మీద పూర్తిగా ఫోకస్ పెట్టాడని తెలుస్తుంది.యువ హీరోలంతా కూడా హిట్లు సూపర్ హిట్లతో 100 కోట్లు కూడా కొట్టేస్తున్న ఈ టైం లో సినిమాలు సక్సెస్ చేసుకోలేక వెనకపడ్డాడు శర్వానంద్. అందుకే రాబోతున్న సినిమాల విషయంలో మరింత జాగ్రత్త వహిస్తున్నాడని తెలుస్తుంది. రామ్ అబ్బరాజు ఆల్రెడీ హిట్ కొట్టి ఆడియన్స్ పల్స్ పట్టేశాడు కాబట్టి అతనితో చేస్తున్న నారి నారి నడుమ మురారి సినిమా ఆడియన్స్ కి మంచి ఎంటర్టైన్మెంట్ అందించేలా ఉంటుందని చెప్పొచ్చు.మరోపక్క సంపత్ నంది సినిమా కూడా పవర్ ఫుల్ టైటిల్ మంచి నేపథ్యంతో రాబోతుందని తెలుస్తుంది. సో ఈ రెండు సినిమాలతో శర్వానంద్ మంచి కంబ్యాక్ ఇచ్చే అవకాశం ఉంది. నారి నారి నడుమ మురారి ఫ్యామిలీస్ మెచ్చేలా ఉంటుందని తెలుస్తుండగా సంపత్ నంది తో చేస్తున్న భోగి మాత్రం మాస్ మసాలా బొమ్మగా వస్తుంది. మరి శర్వానంద్ లోని మాస్ ని సంపత్ నంది ఎలా వాడుకున్నాడు అన్నది సినిమా వస్తేనే చెప్పగలం. ఈ రెండిటితో పాటు శర్వానంద్ ఒక రైడర్ బ్యాక్ డ్రాప్ మూవీ కూడా చేస్తున్నాడని తెలిసిందే.

# కమల్ క్షమాపణలు చెప్పేవరకు థగ్‌లైఫ్ ఆపాల్సిందే

## కర్ణాటక ఫిలిం బాడీ హెచ్చరికలు




కమల్ హాసన్ తన కొత్త సినిమా థగ్ లైఫ్ కర్ణాటకలో విడుదల కష్టంగానే ఉంది. ఆయన క్షమాపణ చెబితే తప్ప విడుదలకు అంగీకరించమని అక్కడి సినీ వర్గాలు హెచ్చరించాయి. కన్నడ తమిళం నుంచి పుట్టిందని కామెంట్స్ చేయడం వివాదానికి కారణమైంది. కర్ణాటకలోని ప్రజలు, పలు సంఘాలు కమల్ హాసన్ తీరును తప్పుపట్టాయి. ఆయన సినిమా విడుదలకు అనుమతించబోమని హెచ్చరించాయి. కమల్ హాసన్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పకుంటే, ఆయన సినిమా థగ్ లైఫ్‌ని రాష్ట్రంలో విడుదలకు అనుమతించ బోమని కర్ణాటక ఫిలిం బాడీ హెచ్చరించింది. ఆయన క్షమాపణ చెప్పకపోతే, థగ్ లైఫ్ కర్ణాటకను నడవదు. ఇది ఇండస్ట్రీ గురించి కాదు, ఇది రాష్ట్రం గురించి. రాజకీయ పార్టీలు కూడా వ్యతిరేకిస్తున్నాయి, కన్నడ అనుకూల సంస్థలు ఆయన స్పందించాల్సిందేనని స్పష్టం చేస్తున్నాయి. ఆయన క్షమాపణ లేకుండా సినిమా విడుదల కష్టం. మా ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ కమల్ హాసన్ సినిమాను ప్రదర్శించేందుకు సిద్ధంగా లేరు. ఈ సినిమా ఇక్కడ ఎలా విడుదల అవుతుందని కర్ణాటక ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఎం. నరసింహులు అన్నారు.కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు కన్నడ నాట తీవ్ర వివాదంగా మారాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు- బీజేపీ నేతలు కూడా కమల్ హాసన్ తీరును తప్పుపడుతున్నారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య మాట్లాడుతూ.. కన్నడకు సుదీర్ఘ చరిత్ర ఉందని, అది కమల్ హాసన్‌కి తెలియదని అన్నారు. బీజేపీ స్టేట్ చీఫ్ బీవై విజయేంద్ర క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

మరోవైపు, తనకు క్షమాపణ చెప్పే ఆలోచన లేదని కమల్ హాసన్ స్పష్టం చేశారు. తాను తప్పు చేశానని అనుకుంటేనే క్షమాపణలు చెబుతానని చెప్పారు.

# సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' రిలీజ్ డేట్ ఫిక్స్




'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' సినిమాలతో స్టార్ బాయ్ ఇమేజ్‌ని సొంతం చేసుకున్న సిద్ధు జొన్నలగడ్డ చేస్తున్న తాజా చిత్రం 'తెలుసు కదా'. రొమాంటిక్ లవ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహిస్తున్నారు. ఇన్నాళ్లు కాస్ట్యూమ్ డిజైనర్‌గా వ్యవహరించిన నీరజ కోన తొలిసారి మెగా ఫోన్ పడుతూ ఈ మూవీ ద్వారా డైరెక్టర్‌గా మారారు. అయితే, గత కొన్ని రోజులుగా ఈ చిత్రం రిలీజ్ డేట్ కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు మేకర్స్ తాజాగా క్లారిటీ ఇచ్చేశారు. ఈ మూవీని దీపావళి కానుకగా అక్టోబర్ 17న విడుదల చేస్తున్నామంటూ అధికారికంగా ప్రకటించారు. రొమాంటిక్ లవ్ స్టోరీగా రూపొందుతున్న ఈ సినిమా కోసం విడుదల చేసిన ప్రమోషనల్ వీడియో ఆకట్టుకుంటోంది. ఇక, ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సిద్ధుకు, ఆశించిన స్థాయిలో మూవీ ప్రేక్షకులను ఆకట్టుకోకపోవడంతో నిరాశే ఎదురైంది. దీంతో మళ్లీ ట్రాక్‌లోకి రావాలనే ప్లాన్‌లో ఉన్నారు. ఇందులో భాగంగానే ఈ రొమాంటిక్ లవ్ డ్రామా చేస్తున్నారు. రాశీఖన్నా, శ్రీనిధిశెట్టి కథానాయికలుగా చేస్తున్న ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

PRINTED,PUBLISHED AND OWENED BY BEZAWADA NAGA BHARGAVI AND PRINTED AT: V PRINT GRAPHICS S-14,ADDEPALLI COMPLEX,GUDIWADA-521-301 , KRISHNA DISTRICT ,ANDHRA PRADESH AND PUBLUSHED FROM H.NO 12 /323,TAILORING VEEDHIGUDIVADA -521 301,KRISHNA DISTRICT, ANDHRA PRADESH
EDITOR : BEZAWADA EDUKONDALU,RNI TITLE CODENO: APBIL16314, PHONE NO: 9849044212, EMAIL ID :